# ఆఖరి క్షణములు

నెవిల్ సోదరుడా, నీకు వందనములు. ప్రభువు మిమ్మును దీవించునుగాక.

అది ఎల్లప్పుడు ఒక విధముగా హడావుడిగా యుంటుంది. నేను ఇప్పుడే లోనికి వచ్చాను. వారి పెంతెకొస్తు యాభై సంవత్సరముల జూబిలీ కూటముల కొరకు, అక్కడకు రమ్మని సోదరుడు మూర్ నాతో ఫోనులో మాట్లాడుచున్నాడు. నేను మరొక స్థలములో బిజినెస్‌మెన్ వారి కూటములకు తారీఖులను ఇచ్చుటకు ప్రయత్నము చేయుచున్నాను. నేను ఫోనును పైకి లేపి, "'కేవలము నమ్ముము,' అను మాటను వినండి? అన్నాను, అదేమిటో మీకు తెలుసా." మరియు బిల్లీతో మాట్లాడుమని, నేను అతనికి ఫోను ఇచ్చి, తలుపు దగ్గరకు పరుగెత్తుకొని వచ్చాను. కాబట్టి, ఆ వెనుకకు బయటకు వారు ఎలా వస్తారో నాకు తెలియదు. కాని... లూసియానా వెళ్లుటకు నేను నిజముగా ఇష్టపడతాను, ఆ ప్రజలు దక్షిణాదిన యున్న పాతకాలపు మంచి ప్రజలు. అయితే అదే తారీఖులలో నేను ఫ్లోరిడాలోని బిజినెస్‌మెన్ యొక్క రీజినల్ కన్‌వెన్షన్‌లో తప్పక ఉండాలి, మరియు ఒక్క క్షణములో, ఆ రీతిగా రెండిటిని కలిపి ముడివేయటం, అది ఒక రకముగా కష్టముగా యుంటుంది.

2 ఈ ఉదయమున సజీవులుగా మరియు, "ఆమేన్," అని చెప్పే వారి మధ్యలో మనము ఇక్కడ యుండుటను బట్టి మనమందరము సంతోషముగా ఉన్నాము. అది నిజము. ఇప్పుడు, ఇక్కడ అంతా కిక్కిరిసి పోయినందుకు నేను విచారిస్తున్నాను. కొందరు ఇక్కడకు వచ్చి మరలా కారులను వెనుకకు నడిపి వెళ్లిపోయారని అతడన్నాడు. అయితే మనము...చేయగలిగినంత శ్రేష్టమైన దానిని ఈ సమయములో చేద్దాము. మీకు తెలుసా. మీకు అర్థమైనదని నేను నిశ్చయతను కలిగియున్నాను. [సహోదరుడు బ్రెన్‌హాం గారు దగ్గుచున్నారు.—సంపా.] నన్ను మన్నించండి.

దీని నుండి, మరియు దాని నుండి మీరు బాగా వినగలుగుచున్నారా? ఇక్కడ? మంచిది, సరిగ్గా దానిని ఇక్కడకు తీసుకొని రండి, ఆ ప్రకారము నేను ఎంతో దగ్గరగా యుంటాను. ["ఇది పనిచేయుచున్నది. అది—అది రికార్డింగ్ మైకు," అని నెవిల్ సహోదరుడు చెప్పుచున్నాడు—సంపా.] ఇది, రికార్డు చేయుచున్నదా. మంచిది. మంచిదండి.

3 బాగున్నది, గతరాత్రి, మీరు ఆనందించారా? మనము నిశ్చయముగా దానిని పొందాము, ప్రభువు మనలను దీవించాడు. అక్కడ వర్తమానమును గూర్చి ఎన్నో విషయములు చెప్పబడవచ్చును, కాని మీరు దానిని చదవవచ్చును, మీకు తెలుసా, వరుసల మధ్య చదివి, మనము జీవించుచున్న ఘడియను మీరు గ్రహిస్తారు. మనము తిన్నగా అంత్యకాలములో యున్నాము. నేను దానిని నమ్ముతాను. బహుశా, ప్రతి ఒక్కరు అలాగే తలంచియున్నారు. నేను ఊహిస్తాను, యేసు తిరిగి వస్తానని, వాగ్దానము చేసినందువల్ల, కాని, నీకు తెలుసా, ఈ దినములలో ఒక దినమున, ఎలాగైనా, ఆయన రాబోవుచున్నాడు. కాబట్టి సంఘము ఎత్తబడుట తప్ప, మరి ఏమీ సంభవించుట మిగిలి యుండలేదని నేను చూస్తాను.

4 ఇప్పుడు, మనము వర్తమానమును సమీపించక ముందు, ఈ ఉదయమున నేను, *చివరి క్షణములు* అను అంశమును తీసుకొంటాను. మరియు ఈ రాత్రికి, ఈ రాత్రి కూటమును ఇప్పుడు గుర్తుంచుకోండి, అది *ఆయన సన్నిధి లో జీవించుట.* చూడండి? త్వరగా, వేగిరముగా యుండుటకు మనము ప్రయత్నము చేద్దాము, ఆ ప్రకారము మీరు సోమవారము ఉదయము పనిచేయుట కొరకు మీరు వెళ్లిపోవచ్చు. మీ అందరిని బట్టి నేను ఎంతో కృతజ్ఞుడను. మీరు లేకుండా నేను ఏమి చేయగలనో, నాకు అర్థము కాదు. మీరు లేకుండా నేను మార్గము గుండా వెళ్లలేను.

5 ఆ సహోదరి విలియమ్స్‌కు నేను ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపగోరుచున్నాను, కనీసము ఆ స్త్రీ ఎవరో తెలియదని నేను ఊహిస్తాను. ఈ ఉదయమున నేను లేవగానే, నా సోదరుడు చార్లీ కాక్స్ అక్కడ యున్నాడు, మరియు మెట్ల మీద ఎంతో ఆహారము, నిలువ చేయబడిన ఆహార పదార్థములు, నిండుగా ఉంచబడియున్నవి. ఆ చిన్న దీనమైన స్త్రీ, ఎలా టమాటాలు, ఆ ఆహార పదార్థములను నిల్వ చేయుటకు, ఈ వేసవిలో ఎంతగా చెమట కార్చియుంటుందో. ఇప్పుడు, అది నాకు ఎంతో ఎక్కువైయున్నది. సహోదరి విలియమ్స్ అని నేననుకొంటాను, ప్రార్థించబడుటకు వారు నీ బైబిల్‌ను అక్కడ విడిచిపెట్టారు, దానికొరకు దేవునికి ప్రార్థించమని చెప్పారు...ఈ ఉదయమున నేను వర్తమానము కొరకు చదవుచుండగా, నేను ఉదయమున ప్రార్థించాను, అదేమనగా దేవుడు ఆ బైబిలులోని విషయాలను నీ హృదయములో ఉంచునుగాక. మరియు దేవుడు నిన్ను దీవించాలని నేను ప్రార్థించాను. సహోదరీ, నేను దానికొరకు వెల చెల్లించాలని ఆశిస్తాను, వాటిని బయటకు తెచ్చుటకు నిశ్చయముగా నీవు ఎంతో చెమట కార్చియుంటావు. నీకు ఎంతో కృతజ్ఞతలు! అది చెప్పుటకు ఎంతో చిన్నది, కాని దానికి ఒక లేఖనమును నన్ను ఇవ్వనిమ్ము, అక్కడ మనకు తెలుసు, నేను దానిని గతరాత్రి చెప్పాను, అది తప్పిపోదు. యేసు అన్నాడు, "మిక్కిలి అల్పులైన వారికి మీరు దీనిని చేసినందున," అది ఎలా ఉంటుందో, చూడండి, "మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకరికి మీరు చేసినందున, మీరు దానిని నాకు చేశారు." అది తిన్నగా ఆయన హస్తములలోనికి ఇచ్చినట్లుగా, అది నీకు తిరిగి వచ్చునుగాక. దాని కొరకు దేవుడు నిన్ను దీవించును గాక.

6 మీ అందరికి కృతజ్ఞతలు. మీరు ఇక్కడ యున్నప్పుడు, మీరు చెల్లించే దశమభాగములను కనుగొన్నాను, అది మాపైయున్న మీ నమ్మకము, అవన్నియు దేవుని రాజ్యము కొరకు వెళతాయి. మేము వాటికొరకు బాధ్యులమై యున్నాము, చూడండి, తప్పక దానికి లెక్క చెప్పవలసియున్నది. ప్రభువు కోరిన మార్గములో, ప్రతి కదలికను మేము చేయగలిగినంత పరిపూర్ణముగా చేయాలనుకొంటాము, కాబట్టి మేము చేసే ప్రతి దానిని గమనించగోరుచున్నాము, కారణమేమనగా, మన మార్గములోనికి వచ్చిన సమస్తమును బట్టి, ఆయనకు లెక్క అప్పగించుటకు, ఏ సమయములో ఆయన మనలను పిలువబోవుచున్నాడో మనకు తెలియదు.

7 ఆ కారణమును బట్టియే, గతరాత్రి నేను చెప్పినట్లు, పౌలు ఒకే ఒక కోటును కలిగియున్నాడు. చూడండి? ఆయన ఎక్కువ కలిగి యుండగలిగేవాడు, కాని అతడు కలిగియుండలేదు. అతనికున్న ఒకే కోటును, ఆయన ఒకేసారి వాడగలిగేవాడు, కాబట్టి అతడు ఆ ఒక్కదానినే ఉంచుకొన్నాడు.

లోకసంబంధమైన సంపదల కొరకు అతడు చింతించాడని నేను అనుకొనను. పేరు ప్రతిష్ఠల కొరకు అతడు చింతించాడని నేను అనుకొనను, నా భావము మీకు అర్థమైనదా, ఈ రోజున మత ఉద్యమములలో ప్రతి ఒక్కరూ చేయుచున్నట్లుగా అతడు చేయలేదు. అనేకమంది ప్రజలు. . .

8 ఇది టేపు చేయబడుచున్నదని నాకు తెలుసు. నేను ఈ విషయములను ఇక్కడ చెపుతున్నప్పుడు, నేను ఈ సంఘముతో మాత్రమే మాట్లాడుటలేదు, కాని ప్రపంచమంతా మాట్లాడుచున్నాను. ఏలయనగా ఈ టేపులు ఎన్నో, ఎన్నో దేశములకు వెళతాయి, ఆ వెనుక ఆఫ్రికాలోని తెగలువారు సహితము వాటిని తీసుకొంటారు, అక్కడ వారు కూర్చొనియుండగా, అక్కడి సేవకుడు ఆ ప్రజలకు వాటిని అనువాదము చేస్తాడు, ఆ వెనుక వారికి వారి కుడి చెయ్యి ఏదో, ఎడమ చెయ్యి ఏదో వారికి తెలియదు. చూడండి? ఆ వెనుక ఆస్ట్రేలియాలోనికి వెళ్లినట్లైతే, వారు తినగలిగేది ఒకటి మాత్రమే. . .వాళ్ళు పంచదారను పొందే మార్గము ఏమనగా, వారు ఒక చీమల పుట్టను త్రవ్వి, కొన్ని చీమలను తీసి, వాటి వీపును ఆ రీతిగా కొరుకుతారు. ఆ విధముగా వారు పంచదార కొరకు జీవిస్తారు. వారికి బట్టలు లేవు, వారికి ఏమియు వుండవు. వారు ఒక కంగారు జంతువును తీసుకొని, దానిని నిప్పులలో వేసి, దాని ఆంత్రములను సమస్తమును తొలగించి, కొంచెము దానిని మాడ్చి, తరువాత దానిని తింటారు. అది భయంకరమైన సంగతి. మరియు గుర్తుంచుకోండి, ఈ టేపులు అక్కడ వినిపించబడతాయి. ఇక్కడ మీరు వినుచున్న వర్తమానమును వందలమంది మిషనరీలు ఆ టేపులను తీసుకొని, అక్కడ ప్రజలకు అనువాదము చేసి వాటిని వినిపిస్తారు. కాబట్టి, మీరు చూడండి, తీర్పు దినమున నేను అక్కడకు వెళ్లినపుడు, నా భుజములపై ఎంత భారము మోపబడియున్నదో మీరు చూడండి? నేను ఎవరినైనా తప్పుదారి పట్టిస్తే ఏమవుతుంది? చూడండి? అక్కడే నీవున్నావు. ఆ ఆత్మలను గూర్చి కొంచెము ఆలోచించండి, నేను తప్పు విషయములోనికి వారిని నడిపించినట్లైతే ఏమవుతుందో.

9 అందుచేత, ఇక్కడ సంస్థలలో నాకు సోదరులు ఉన్నారు. వారిలో అనేకమంది, వారిలో దరిదాపుగా చాలామంది, చక్కని మనుషులు, దానిని బట్టి నాకు సంతోషము. కాని వారిలో కొందరు, సాధారణముగా నాయకులు, వారు తిన్నగా లోనికి ముడివేయబడి, ఓ, దానిని ఒక రాజకీయపు వ్యవహారముగా చేస్తారు. వారు దానిలో రాజకీయములను ఆడతారు. దానిలో, వారు దేవుని యొక్క వాక్యము నుండి ప్రక్కకు వెళ్లిపోతారు.

10 నేను తప్పక వాక్యముపై నిలిచియుండాలి. నేను—నేను తప్పక అక్కడ నిలబడియుండాలి. అది సరిగ్గా దానియొద్దకు వస్తుంది. మరియు నేను—నేను—నేను దానితో కదలవలసియున్నది, అంతవరకే. కాబట్టి, మీకు తెలుసా, మనము ఒక చిన్న పాటను పాడేవారము, "కాలమను ప్రవాహము గుండా మనము తేలియాడుచున్నాము, మనము ఎక్కువ కాలము ఇక్కడ నిలిచియుండము." మీరు దానిని వినియున్నారు. "చీకటి యొక్క తుఫాను మేఘములు, ఒక ప్రకాశవంతమైన దినముగా మారుతాయి." అది నిజము. "మనమందరము ధైర్యముగా ఉందాము, కారణము మనము వెనుక ఒంటరిగా విడువబడము." అది నిజము. "త్వరలోనే ఆ జీవపు నౌక రత్నముల గృహమునకు ప్రోగుచేయుటకు వచ్చుచున్నది." ఆ సమయములోనే, ఆ కోటును ధరించుటకు ఎదురు చూస్తాను,

అది ఎన్నడూ మాసిపోదు, అది, నిత్యమైనది. అందుకే అక్కడికి మనము వెళ్లువరకు, ఈ భూసంబంధమైన వాటిని నేను లక్ష్య పెట్టకుండా, నేను తప్పక దేవునికి నమ్మకముగా యుండాలి. అవే శాశ్వతముగా ఉండబోవుచున్నవి.

11 కాబట్టి నేను, ఈ ముప్పయి రెండు సంవత్సరముల సేవలో, నేను వాక్యమునకు నమ్మకముగా ఉండుటకు ప్రయత్నము చేశాను. నేను ఎన్నడైనా వేదిక మీద యున్నప్పుడు, బైబిలులో నుండి చదువుట తప్ప, బైబిలు ఏమి చెప్పియున్నదో, దానిని ముందుకు వెళ్లనిచ్చుట తప్ప, ఎన్నడూ వేరొక విషయము నాకు తెలియదు. కాబట్టి, నేను దానిని వెనుక తీసుకొనవలసిన పని లేదు లేక దానిని తిరిగి దిద్దవలసిన పనిలేదు, కారణమేమనగా బైబిలు సరిగ్గా దానిని చెప్పిన ప్రకారమే, నేను బైబిలులో నుండి చదివియున్నాను. నేను కనుగొన్నదేమనగా, దేవుడు ఏదైనా మాట్లాడినట్లైతే, అది నెరవేర్చబడుటకుగాను, మనము తప్పక ఆ వాక్యముతో వెళ్లవలసియున్నది. దానిని మనము చూసియున్నాము, గతరాత్రి, ఈ మధ్యనే, ఒక దర్శనమును గూర్చి నేను చెప్పినట్లుగా, చూడండి...నేను అక్కడ యుండవలసియున్నది, అక్కడ యుండవలసినదిగా హెచ్చరిక, ఆ స్థలములో ఆరు నెలలకు ముందే యున్నట్లుగా నాకు చెప్పబడుట, నేను అక్కడ నిలబడి, "అక్కడకు వెళ్లండి," అని (మూడుసార్లు) "వారితో" చెపుతున్నాను. నేను ఇతర మనుషులతో అక్కడకు నడిచివెళ్లాను. ఆ దర్శనము ఖచ్చితముగా తిన్నగా దానిగుండా నెరవేరింది, దేవుని యొక్క భాగము, నేను అక్కడ విడవబడి నిలబడ్డాను. కాబట్టి మనము గుర్తు చేసుకొనవలసినదేమనగా, నీవు తప్పక వాక్యముపై నిలబడాలి, తిన్నగా వాక్యముతో నిలిచియుండుము. వాక్యము నిన్ను ఎక్కడకు నడుపుతుందో, అక్కడకు తిన్నగా వాక్యముతో వెళ్లుము, అది నిన్ను చక్కగా బయటకు తెస్తుంది, నాకు ఆ నిశ్చయత ఉన్నది.

12 ఇప్పడు, మీరు ఇక్కడ ఎనిమిది గంటల నుండి యున్నారని నాకు తెలుసు, ఇప్పుడు బహుశా తిన్నగా పది గంటలవుతుంది. కాబట్టి ఇప్పుడు ప్రభువునకు ప్రార్థన చేద్దాము. అక్కడ ఏదైనా ప్రత్యేకమైన మనవులు ఉన్నవా? ఇక్కడ ఎన్నో చేతి రుమాళ్ళు ఉంచబడుటను నేను చూశాను. మీ మనవుల కొరకు మీ చేతులను పైకెత్తండి. ప్రభువు మిమ్మును దీవించునుగాక. ఇప్పుడు, ఎందో దీర్ఘకాలము నుండి ఈ విషయములో నేను ఆయనను ఎరిగియున్నాను, అదేమనగా ఆయన ప్రతి హస్తమును మరియు ప్రతి హృదయమును చూస్తున్నాడు, ఇప్పడు మిగిలిన ఒకే సంగతి యేమనగా ఆయనను అడుగుటయే. నీవు దానిని నమ్ముతావు, అది నెరవేరుతుంది. ఇప్పుడు, మనము ప్రార్థన చేయుచుండగా, మీరు నమ్ముచున్నారు.

13 పరలోకపు తండ్రీ, ఇప్పుడు మేము గొప్ప బలమైన దేవుని యొక్క సింహాసనమును సమీపించుచున్నాము, సహజమైన శరీరములో మర్త్యులముగా, ఇంకను మా స్వరములు బయటకు మాట్లాడుచున్నవి, ఆ మాటలు ఎక్కడో మరొక పరిమాణములో దేవుడు కూర్చొన్న ఆ గొప్ప సింహాసనము యొద్దకు వస్తాయి. కారణము, యేసు అన్నాడు, "నా నామములో మీరు తండ్రిని ఏది అడిగినను, దానిని నేను చేస్తాను." మనము సందేహించకూడదని ఆయన అన్నాడు, కాని, మనము ప్రార్థించునపుడు, మనము ఏమి అడిగియున్నామో దానిని పొందియున్నామని నమ్ముడి, అప్పుడు అది మీకు అనుగ్రహించబడును.

ఆయనన్నాడు, "మీరు ఈ కొండతో సహితము మాట్లాడి," "ఇక్కడ నుండి కదులు, అని చెప్పి, నీ హృదయములో సందేహించని యెడల, మరియు నీవు అడిగినది పొందియున్నావని నమ్మినయెడల, నీవు చెప్పినది పొందగలవు." తండ్రీ, అది ఎంతో సత్యమైయున్నదని మాకు తెలుసు. మేము దానిని రోజు రోజు గమనిస్తాము, మరియు నీ మాటలో ఏ పొరపాటు లేదు. దానికి కారణము మేము ఆ స్థానమునకు చేరుకొనలేకపోవుచున్నాము, కొన్నిసార్లు మా విశ్వాసము అక్కడకు మమ్మును కదిలించుట లేదు, మేము నిరుత్సాహపడుతూ, సందేహిస్తున్నాము. కాని ఈ ఉదయమున, ప్రభువా, ఒక నూతన నిరీక్షణతో, ఆయన వాగ్దానమును, క్రీస్తు యొక్క జీవనాడిని పట్టుకొని, మేము వచ్చుటకు ప్రయత్నము చేయుచున్నాము. యేసు నామములో దేవుని యొక్క సన్నిధిలోనికి మేము వచ్చుచున్నాము.

14 ప్రభువా, ఈ ఉదయమున చేతులెత్తుట ద్వారా తెలియచేయబడిన మనవులన్నిటిని నీవు ఎరుగుదువని నాకు నమ్మకమున్నది. నా చేయి కూడా ఎత్తబడియున్నది, ప్రభువా, అది ఎడతెగకుండా పైకి ఎత్తబడియున్నది, కారణమేమనగా నేను అవసరతలో యున్న వ్యక్తిని. మరియు ప్రతి మనవిని దయచేయుమని నేను ప్రార్థిస్తున్నాను. ప్రభువా, వాటివైపు చూడండి, వారి చిన్న మనవుల నుండి పెద్ద మనవుల వరకు, చిన్నవారి నుండి పెద్దవారి వరకు, వారి మనవులకు జవాబు దయచేయుము. తరువాత, తండ్రీ, ప్రతి ఒక్కరికి జవాబు దయచేయుము. యేసు నామములో నేను అడుగుచున్నాను, తరువాత నా మనవిని కూడా జ్ఞాపకము చేసుకోండి, ప్రభువా.

15 మా శరీరములకు మంచి విశ్రాంతి నిచ్చినందుకు నీకు కృతజ్ఞతలు తెలుపుచు ప్రార్థిస్తున్నాను, మరియు మేము కలిగియున్న నీ వాక్య జ్ఞానము కొరకు, ఆత్మ యొక్క గ్రహింపు కొరకు నీకు వందనములు, నా యెడతెగని ప్రార్థన యేమనగా, మాకు గొప్ప గ్రహింపును ఇమ్మని, ఆ ప్రకారమే మేము వ్యర్థముగా యుండక, దాని ద్వారా మేము ఉబ్బిపోయిన వారివలె యుండక, ఒక దీన ప్రజలముగా, దేవుని యొక్క వాక్యము నెరవేర్చుటకు, పరిశుద్ధాత్ముడు మమ్మును వాడుకొనగలుగునట్లుగా, ఈ ఘడియలో ఎక్కడ మేము అవసరమో అక్కడ మా స్థానములో మమ్మును ఉంచండి. ఏలయనగా అది సంభవించుట కొరకు మేము తప్పక సరియైన స్థానములో ఉంచబడవలెను. ప్రభువా, ఆలాగున మేము ఉండగోరుచున్నాము. ఆ బల్ల వెనుక ఒక గృహిణిగా నైనా, ఒక ఫ్యాక్టరీలో రెంచ్ పట్టుకొనియుండు ఒక కార్మికుడుగానైనా, ఒక సాక్షిగానైనా, ఒక వేదిక నొద్ద యుండు ఒక సేవకుడిగానైనా,లేక పెద్దగానైనా ఒక ధర్మకర్తగానైనా, లేక పాఠశాలలో ఒక పిల్లవానిగానైనా, తరగతి గదిలో చర్చి నొద్ద ఒక యువకుడుగానైనా, అది ఏమైనప్పటికి, ప్రభువా, మేము సరియైన సమయములో అక్కడ నీవు పిలచిన స్థానములో యుందుము గాక. ఏలయనగా దానిని నీవు వాగ్దానము చేశావని మాకు తెలుసు, మరియు అది సంభవించబోవుచున్నది, కారణము యేమనగా నీవు ఆ రీతిగా చెప్పియున్నావు, ఎందుచేత, అది మా యొక్క విశ్వాసము అక్కడ నిర్మించబడుతుంది.

16 ఇప్పుడు, ప్రభువా, మాకు ఎక్కువ సమయము లేదని మేము భావిస్తాము. సమయము లోనికి వచ్చుచున్నది. అది లోనికి కదులుచుండగా బయట

అంతరిక్షము నుండి మేము ఆ పొగమంచును స్పృశిస్తాము. దేవుని యొక్క తీర్పు మరియు దేవుని యొక్క ఉగ్రత క్రుమ్మరించబడుటకు సిద్ధముగా యున్నదని మేము ఎరిగియున్నాము. దానియొక్క ప్రభావములను ఇదివరకే మేము స్పృశించగలము. ప్రభువా, మాకు సహాయము చేయుమని మేము ప్రార్థన చేయుచున్నాము.

17 ప్రభువా, ఇప్పుడు ఈ ఉదయమున దరిదాపుగా ముప్పయి నిముషములు ఈ చిన్న వర్తమానము, చివరి క్షణములు కొరకు నాకు సహాయము చేయుము. ప్రభువా, మేము తిన్నగా ఎక్కడుయున్నామో, గ్రహించునట్లు మాకు సహాయము చేయుము.

18 ప్రభువా, మా పాపములను, అతిక్రమములను తీసివేసి, ఇప్పుడు మమ్మును శుద్ధిచేయుము. ఈ ఉదయము ఇక్కడయున్న ఒక్క వ్యక్తి నశించకుండును గాక, అవతలి గట్టున మేము కలుసుకొన్నప్పుడు, వారందరూ ఆ గొప్ప వృత్తములో యుందురుగాక, వారిలో ఒకరి పేరు తరువాత ఒకరి పేరు "ఉండుట" నేను విందును గాక. ప్రభువా, దానికొరకే మేము ఎదురు చూస్తున్నాము. అక్కడ వృద్ధులు శాశ్వతముగా యౌవ్వనస్థులుగా యుంటారు, ఒక్క క్షణములో రూపాంతరము చెంది, అమర్త్యులుగా, ఆయన యొక్క పోలికలో నిలబడి, సూర్య, నక్షత్రముల వలె ప్రకాశించుదురుగాక, దానియేలు చెప్పినట్లు, "నీతి మార్గమునసుసరించునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రముల వలె నిరంతరమును ప్రకాశించెదరు." కాని నీవు ప్రవక్తతో ఏమి చెప్పావో మేము వింటాము, "దానియేలు నీ మార్గమున వెళ్లుము, నీవు అంతము వరకు నిలకడగా ఉండినయెడల విశ్రాంతినొంది కాలాంతమందు నీ వంతులో నిలిచెదవు."

19 ఓ, దేవా, యేసు రక్తము ద్వారా మమ్మును యోగ్యులుగా లెక్కించబడనిమ్ము. మా సొంత యోగ్యతలను మేము దావా వేయలేము, కాని నీ యోగ్యతల ద్వారా ఆ దినమున మమ్మును యోగ్యులుగా నిలబడనిమ్ము, బహుమానములు ఇవ్వబడుచుండగా, ఆ గొప్ప ప్రవక్త దానియేలు మరియు వారందరితో నిలబడునట్లుగా, మా యొక్క పొరపాట్లను ఒప్పుకొనుచు ఆయన నీతిలో నిలబడాలని కోరుచున్నాము. అప్పటి వరకు, ప్రభువా, నీ చేతిలో సాధనములుగా మమ్మును చేయుము. నీ వాక్యమును వినుటకు మా చెవులను ఈ ఉదయమున సాధనములుగా చేయుము. దానిని మాట్లాడుటకు నా పెదవులను సాధనములుగా చేయుము. ఏలయనగా మేము యేసు నామములో అడుగుచున్నాము, మరియు మా గ్రహింపు దేవుని యొక్క చిత్తమును గ్రహించును గాక. ఆమేన్.

20 దీనిని ప్రారంభించుట ఎంతో కష్టము. అది నీవు ఎంతో చెప్పవలసినదిగా యుంటుంది, కాని ఎంతో కొద్ది సమయము అక్కడ చెప్పుటకు ఉంటుంది. బహుశా నేను వెళ్లకముందు. నేను గతరాత్రి చెప్పాను, బైబిలు లోని గ్రంథములలో ఒకదానిగుండా వెళ్లుటకు మనకు అవకాశము దొరుకుతుంది, నేను వెళ్లక ముందు ఆ ఆకురాలే కాలములో గాని, చలికాలములో గాని. క్రిస్మస్ తరువాత తిన్నగా ఏదో సమయములో నేను విదేశాలకు వెళ్లుచున్నాను.

21 ఈ ఉదయమున పఠనమునకు హెబ్రీ 11వ అధ్యాయము వైపు తిరుగుదాము. ఇప్పుడు చదువుచుండగా జాగ్రత్తగా వినండి. నేను మూడవ వచనముపై నొక్కి చెప్పుతాను.

*విశ్వాసమనునది నిరీక్షించబడువాటియొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది.*

*దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి.*

*ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము.*

22 ఇప్పుడు, నేను ఉపయోగించే అంశము యొక్క వెనుకటి వృత్తాంతము, ఒకరకమైన వింతయైన అంశముగా ఉంటుంది. ఇవి కనబడెడు పదార్థముల చేత నిర్మించబడలేదు. ఇప్పుడు, ఈ ఉదయమున నేను ఉపయోగించే అంశము, *ఆఖరి క్షణములు*, కారణమేమనగా నేను దీనిని ప్రవచనాత్మకమైన దారిలో సమాంతరముగా దానిని నేను చెప్తాను. గతరాత్రి నేను లేఖనములను గూర్చి కొంచెము ఉపదేశించాలనుకొన్నాను; ఈ ఉదయము ప్రవచనాత్మకమైన వర్తమానము; మరియు ఈ రాత్రి సువార్తీకరణ వర్తమానము.

23 ఇప్పుడు, అదృశ్యమైన వాటిలోనుండి, దృశ్యమైనవి తయారు చేయబడినవి. ఇప్పుడు, ఈ సంవత్సరములన్నిటి గుండా నేను నేర్చుకొన్నదేమనగా, సహజమైన ప్రతీది, ఆత్మ సంబంధమైన వాటికి మాదిరిగా యున్నవి. ఇప్పుడు గుర్తుంచుకోండి, సహజమైనది మీరు దేనిని చూసినా, అది ఆత్మ సంబంధమైనదానికి మాదిరిగా యున్నది. చూడండి? అదృశ్యమైన వాటినుండి సమస్తమూ తయారుచేయబడి యున్నవి. చూడండి, సహజమైనది, ఆత్మ సంబంధమైన దానిని ప్రతిబింబించుచున్నది.

24 కొన్ని రోజుల క్రితము నేను చదువుచున్నాను, గతరాత్రి, నేను దానిని కొంచెముగా సూచించానని నమ్ముతాను, నేను చదువుతున్నాను...లేక రేడియోలో కెనడా నుండి వస్తూ వింటున్నాను, అదేమనగా అమెరికా దేశములోని ఒక వైద్యుడు ఏమన్నాడంటే, "మనిషి పరిణామ సిద్ధాంతము ప్రకారము పద్నాలుగు మిలియన్ సంవత్సరాల వయస్సు గలవాడు." పద్దెనిమిది వందల సంవత్సరములో వారు ఇటలీలో ఒక ఎముకను త్రవ్వి పైకి తీశారు, అది ఒక మనిషి యొక్క ఎముకయై యున్నదని ఒక వైద్యుడు అన్నాడు, మరియు ఈ వృద్ధ వైద్యుడు, తన జీవితమంతా ఈ ఎముకను గూర్చి అధ్యయనము చేయటానికి ఖర్చుపెట్టాడు. అతడన్నాడు, "ఈ ఎముక ఒక మనిషి ఎముక, అది పద్నాలుగు మిలియన్ల సంవత్సరాల వయస్సు గలది."

25 ఇప్పుడు, అది ఎంత వెర్రితనమై యున్నదో! దేవుని యొక్క వాక్యమును తప్పు అని రుజువు చేయుటకు గాను, అతడు తన జీవితమంతయూ వ్యర్థమైన దానికొరకు విసిరివేశాడు, మరియు అతనికి దానినుండి అంతము లేని గమ్యము తప్ప, మరి ఏమియు దొరకలేదు. ఒక ఎముకను భూమిలో పాతిపెట్టినట్లైతే, ఇరవై సంవత్సరాలలో అది చీలికలైపోతుందని ఎవరికైనా తెలుసు. ఒక వంద సంవత్సరములలో ఆ ఎముక అదృశ్యమైపోతుంది, నీవు దానిని ఏ స్థితిలో నీవు పాతిపెట్టినప్పటికి, అది ముక్కలైపోతుంది. చూడండి? తరువాత ఒక వెయ్యి సంవత్సరములకు ఆ ఎముక ఎలా యుంటుంది, పదివందల సంవత్సరములకు ఎలా యుంటుంది? ఓ, దానికి పదిరెట్లు వెయ్యండి, ఒక పదిలక్షల సంవత్సరాలు?

ఇప్పుడు ఒక పది లక్షలను, పద్నాలుగు సార్లు వెయ్యండి. ఓ, అయ్యో! కనీసము అటువంటి దానిని ఆలోచించుట అర్ధవంతమైన సంగతి కాదు. ఏ పరిస్థితుల క్రిందయైనా ఒక ఎముక, పద్నాలుగు మిలియన్ సంవత్సరములు యుండదు. ఎవరికైనా అది తెలుసు. ఎముక వలె కనబడే దానిని లేక అటువంటి ఒకదానిని అతడు తీసుకొని యుంటాడు. అది పద్నాలుగు మిలయన్ సంవత్సరముల ఎముక అని వారు ఎలా చెప్పగలరు? చూడండి? మెట్టుకు, ఆరువేల సంవత్సరముల క్రితము దేవుడు భూమి మీద మనిషిని సృజించాడు, అది దానిని పరిష్కారము చేస్తుంది.

26 నా కూటములలో ఒకసారి, కొద్దికాలము క్రితము నాతో ఒకరు చర్చించారు. నేను మనిషి యొక్క పరిణామమును గూర్చి నేను మాట్లాడుచున్నాను, అతడు కేవలము ఆరువేల సంవత్సరముల వయస్సు గలవాడు. అప్పుడు ఈ మనిషి అన్నాడు, "మంచిది, బ్రెన్‌హాం సోదరుడా, ఈ భూమి కోట్ల సంవత్సరాల వయస్సు కలిగియున్నదని మేము రుజువు చేయగలము. కాబట్టి నీవు దేనిని గూర్చి మాట్లాడుచున్నావో, నీవు అంతా తప్పుయైయున్నావు."

నేనన్నాను, "నీవు బైబిలును నమ్మవా?"

అతడన్నాడు, "మనిషి బైబిలును వ్రాశాడని నేను నమ్ముతాను."

27 నేనన్నాను, "నిజముగా మనిషి యొక్క హస్తము అక్షరములను రూపొందించింది, కాని పరిశుద్ధాత్ముడు ఆ చేతుల వెనుక యున్నాడు. చూడండి, అక్షరాన్ని రూపొందించింది, 'ఏలయనగా బైబిలు ఆ రీతిగా చెప్పింది."

28 అతడన్నాడు, "మంచిది, ప్రపంచము మీద వారు తప్పుయై యున్నారని అక్కడ నీవు తప్పక ఒప్పుకోవాలి."

నేనన్నాను, "బైబిలు ఎన్నడూ తప్పు కాదు, ఎన్నడూ తప్పు కాదు."

29 అతడన్నాడు, "ప్రపంచము ఆ ప్రకారమై యున్నదని చెప్పినట్లైతే," అతడన్నాడు, "అగ్ని పర్వతముల నుండి అవి ఏలాగు పైకి వచ్చియున్నవో, నీవు పర్వతములను చూడగలవు."

నేనన్నాను, "కాని నీవు కొంచెము..."

అతడన్నాడు, "దేవుడు ప్రపంచాన్ని ఆరు దినములలో చేశాడు."

30 నేనన్నాను, "ఇప్పుడు బైబిలు దానిని చెప్పుటలేదు. నీవు దానిని ఆలోచించి చెప్పావు." నేనన్నాను, "నీ వాదమును పరిష్కరించుటకు మనము వెనుకకు వెళదాము. ఆదికాండము 1వ అధ్యాయములో చెప్పబడింది, 'ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.' కాలము! ఎంతకాలము నుండి ఆయన దానిని చేయుచున్నాడు, నాకు తెలియదు. ఆయన మనకు చెప్పలేదు. కాని, 'ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.' కాలము! అప్పుడు, 'ప్రపంచము నిరాకారముగా యున్నది.'" అప్పుడే దేవుడు దానిని వాడుకొనుటకు ప్రారంభించాడు. చూడండి, కాబట్టి వారు ఏమీలేని దానికొరకు వారి మెదడును బాదుకొంటారు. చూడండి? చూడండి?

31 దేవుడు భూమిని తయారుచేశాడు. దానిని తయారు చేయుటకు ఆయనకు ఒక వంద ట్రిలియన్‌ల సంవత్సరములు పట్టియుండవచ్చు;

ఆయనకు అది ఎంతకాలము పట్టియున్నదో నాకు తెలియదు, కాని ఆయన దానిని తయారుచేశాడు. అది ఎంతకాలమో ఆయన మనకు చెప్పలేదు, అది ఎంతకాలమైనదో అది మన పనికాదు. కాని తరువాత సృష్టి ఆయన ప్రారంభించినపుడు, మరొక సమయములో అది పైకి వచ్చుట ప్రారంభమైనది.

32 అక్కడ సమస్తము, భూమి మీద పరలోకమును ప్రతిబింబించి యున్నది. నేను దానిని నమ్ముతాను, కారణము నీవు చూస్తున్న సమస్తము, జీవము కొరకు మూల్గుచున్నవి, కారణమేమనగా అది ప్రతిబింబించిన జీవము నుండి అది అక్కడయున్నది. దేవుడు మనిషిని చేసినపుడు, నేను నమ్ముతాను, అతి చిన్నవాటిని ఆయన ప్రతిబింబించుట ప్రారంభించాడు, అది జంతు జీవము, తరువాత ఆయన మరొక భిన్నమైన దానిని సృజించాడు. ఆయన ఆ విధముగానే ఖచ్చితముగా చేసియున్నాడని బైబిలు చెబుతుంది. ఆయన మొదటగా చెట్లను చేశాడు, వృక్ష జీవము, మరియు మనిషిని చేశాడు. తరువాత చివరిది, ఎన్నడైనా భూమి మీదకు వచ్చిన సృష్టి, ఒక మనిషియై యున్నాడు, దానికంటే ఉన్నతమైనది ఎన్నడూ రాలేదు. కారణము ఎందుచేత? అది పరలోకములోని అత్యున్నతమైన పరిపూర్ణమైన ప్రతిబింబమైయున్నది, అదే దేవుడు ఒక మనిషియై యున్నాడు. చూడండి? దేవుడు ఒక మనిషియై యున్నాడు, కాబట్టి అది దానిని ఋజువు చేస్తుంది. మరియు దేవుడు మన మధ్య నివాసము చేయుటకు దిగివచ్చినపుడు, ఆయన ఒక మనిషియై యుండెను. చూడండి? ఒక మనిషి, కాబట్టి అది చూపునదేమనగా పరిపూర్ణమైన పరిణామము దేవుడై యున్నాడు, అది ఒక మనిషి.

33 అప్పుడు నీవు ఒక చెట్టును తీసుకొన్నప్పుడు, (నీవు గడ్డిని మొదలైన వాటిని తీసుకొని), ఒక చెట్టును తీసుకొన్నప్పుడు, అది పరలోకములో యున్న జీవ వృక్షమును ప్రతిబింబిస్తుంది. సహజమైన ప్రతీదీ, హెబ్రీ పత్రిక చెప్పినట్లుగా, కనబడని వాటినుండి తయారు చేయబడినవి. ఆ విషయాలన్నియూ పరిపూర్ణత కొరకు మూలుగుచున్నవి. మరొక మాటలో, అవి సహజాతీతమైనవి. మరియు సహజాతీతమైనది, సహజమైన దానిని ప్రతిబింబించుచున్నది. ఇప్పుడు, అలాగైతే సహజమైనది, నిత్యమైనదై యున్నది, లేక సహజాతీతమైన దానితో, శాశ్వతమైనదిగా యుండవలసియున్నది, కాని పాపము సహజమైన దానిని వంకరగా చేసింది. కాబట్టి, అది ఆ ప్రకారమైయున్నట్లైతే, నేను నమ్ముచున్నదేమనగా, అప్పుడు భూమి మీద సంభవించే ప్రతీదీ, ఆత్మ సంబంధమైన కార్యములుగా అది సంభవించుచున్నది. చూడండి? అది తప్పక ఏదో ప్రగతిని ప్రతిబింబించాలి, అదే మానవుని యొక్క ప్రగతి.

34 ఇప్పుడు, మనము కనుగొనేదేమనగా, సహజమైన శరీరము వలె, ఇక్కడ సహజమైన శరీరమున్నది, మరియు ఆ శరీరము తిరిగి తన్నుతాను ఉత్పత్తి చేసుకొనుటకు తయారుచేయబడింది, వారే పిల్లలు. ఇప్పుడు సహజమైన శరీరము, ఒక బిడ్డ యొక్క సహజమైన పుట్టుకలో, మనము కనుగొనేదేమనగా, మొదటగా వచ్చునది నీరైయున్నది, తరువాత రక్తము, తరువాత జీవము వస్తుంది. ఆత్మ సంబంధమైన క్రీస్తు యొక్క శరీరములో, మనము కనుగొనేదేమనగా, మొదటిది నీరు, రక్తము, మరియు జీవము; నీతీకరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము. అది ఎలా ప్రతిబింబించుచున్నదో చూడండి,

సహజమైనవన్నియూ ఆత్మ సంబంధమైన వాటిని ప్రతిబింబించుచున్నవి. సహజమైన జన్మ.

35 ఉదాహరణకు, మనము వివాహ బాంధవ్యమును తీసుకొందాము. అదే వివాహమని మనము కనుగొంటాము; మొదటిది, తనను పెండ్లాడమని కోరుట, తరువాత ఒప్పందములు, తరువాత వివాహము. అది తప్పక కాలమంతటిని పరిష్కరిస్తుంది. ఇప్పుడు, క్రీస్తు మరియు సంఘముతోను అది ఆలాగునేయున్నది. చూడండి? ఒక పరిణయ ప్రతిపాదన, దేవుడు మన హృదయములను పిలుస్తున్నాడు; మనము లోబడతాము, తరువాత వివాహ కార్యము, మరియు పెండ్లికుమార్తె, పెండ్లి కుమారుని యొక్క పేరును తీసుకొంటుంది. చూడండి? చూడండి? చూడండి? అది అక్కడే యున్నది, అది వధువును తయారు చేస్తుంది. ఇప్పుడు, ఎల్లప్పుడు, పెండ్లికుమార్తె, పెండ్లికుమారుని పేరుని తీసుకొంటుంది.

36 ఇక్కడ మనము ఎన్నో విషయములను మాట్లాడవచ్చును. నేను ఇక్కడ ఒక పట్టిలో వ్రాశాను, వాటన్నిటిగుండా వెళ్లుటకు వాటిని బలపరిచే లేఖనములను వివరించుటకు, నాకు దరిదాపుగా రెండు గంటల సమయము పడుతుంది. వాటిని బలపరిచే కొన్ని లేఖనములను మీరు కోరినట్లైతే. ఉదాహరణకు 1 యోహాను 5:7, సహజమైన జన్మను మరియు ఆత్మ సంబంధమైన జన్మను చూపుతుంది, "నీరు, రక్తము మరియు ఆత్మ." మరియు పరలోకములో మూడు, "తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ." ఈ మూడు ఒక్కటే. ఇక్కడ భూమి మీద సమ్మతించునవి మూడున్నవి, అవి ఒక్కటి కాదు, కాని ఒక్కటిగా సమ్మతిస్తాయి, భూమి మీద, అది "నీరు, రక్తము మరియు ఆత్మ." చూడండి, "నీరు, రక్తము మరియు ఆత్మ," సహజమైన జన్మ దానిని మాదిరి చేసినట్లుగా.

37 కాబట్టి ఒక మనిషి, "నేను కేవలము నీతీకరణమును మాత్రమే కలిగియుండాలని తలంపు మాత్రమే కలిగియున్నట్లైతే," అతడు తప్పుయై యున్నాడు. అతడు తప్పక తప్పుయైయున్నాడు. తరువాత, ఒక సంఘము, అనేకమంది పెంతెకొస్తులు నమ్మినట్లుగా, అది పరిశుద్ధాత్మయే అని, "అది అంతమట్టుకే, మారుమనస్సు పొంది కేవలము పరిశుద్ధాత్మను పొందాలి," అని అంటే, అది ఇంకనూ తప్పే యున్నది, కారణమేమనగా, పరిశుద్ధాత్ముడు లోనికి వచ్చుటకు ముందు, తప్పక నీవు శుద్ధీకరణమును పొందాలి. నీవు ఆలాగు పొందని యెడల, నీవు రక్తమును బయట విడిచిపెడతావు. చూడండి? క్రొత్త జన్మ అనగా, ప్రజలు మాట్లాడుచున్నట్లుగా, పరిశుద్ధాత్మ బాప్తిస్మమే క్రొత్త జన్మకాదు. ఇప్పుడు అది తప్పు. పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, క్రొత్త జన్మ నుండి వేరుగా యున్నది. క్రొత్త జన్మ అనగా నీవు తిరిగి జన్మించినపుడు. కాని పరిశుద్ధాత్మ అనగా, సేవకొరకు ఆ జన్మలోనికి వచ్చు శక్తియైయున్నది. సరిగ్గా అదియే. చూశారా? పరిశుద్ధాత్మ- - -పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుట.

38 క్రొత్త జన్మ, యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా నీవు క్రొత్త జన్మను పొందియున్నావు. చూడు? విశ్వాసము ద్వారా, నీ రక్షకునిగా ఆయనను ఆంగీకరించుట, అది జన్మయై యున్నది, చూడు, కారణమేమనగా నీవు మరణము నుండి జీవములోనికి మారియున్నావు. ఇప్పుడు, నీవు దానిని సమర్థించగోరినట్లైతే, యోహాను 5:24 తీసుకోండి, "నా మాట విని, నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు." చూడండి,

అతడు జీవమును కలిగియున్నాడు, ఏలయనగా అతడు నమ్ముచున్నాడు. మరియు అదే గుంపు, పెంతెకొస్తు నొద్దకు వెళ్లి, పరిశుద్ధాత్మతో బాప్తిస్మమును పొందవలసియుండెను. ఖచ్చితముగా.

39 పరిశుద్ధాత్మ సేవ కొరకైన శక్తియైయున్నది. కాబట్టి తిరిగి జన్మించుటను గూర్చి మాట్లాడినపుడు, దానిని పరిశుద్ధాత్మకు అన్వయిస్తున్నపుడు, అనేక మెథడిస్టు వారు అక్కడ తప్పుయైయున్నారు. అది అలా కాదు. అది అక్కడ లేఖనముతో సమ్మతించదు. నీవు దాని యొక్క ప్రతి దారులను పొందుతావు. అక్కడ సరిగ్గా లేఖనము యుంచబడినట్లుగా, నీవు దానిని తప్పక తీసుకొనవలసి యున్నది. చూడండి? మరియు పరిశుద్ధాత్మ..."దీని తరువాత నీవు నూతన జన్మను పొందుతావు." ఏమిటి? కాదు. "మీరు శక్తిని పొందుతారు." అపొస్తలుల కార్యములు 1:8, "దీని తరువాత పరిశుద్ధాత్ముడు మీ మీదికి వస్తాడు." చూడండి? వారు ఇదివరకే నిత్యజీవము కొరకు విశ్వాసముంచారు, దాని శక్తి కొరకు వారు పరిశుద్ధాత్మను కలిగియుండవలసియున్నది. "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినపుడు, మీరు నాకు సాక్ష్యులుగా యుంటారు," కారణమేమనగా, పరిశుద్ధాత్మ, పునరుత్థానమునకు ఒక సాక్షియై యున్నాడు, అది చూపునదేమనగా, నీవు క్రీస్తులో ఒక యుక్త వయస్సు గల వాడవయ్యావు.

40 ఇప్పుడు, సహజమైనది. ఆత్మ సంబంధముగా సంభవించే వన్నీ, సహజాతీతమైన వాటికి మాదిరిగా యున్నవి, లేక సహజమైనది, సహజాతీతమైన దానికి మాదిరిగా యున్నది.

41 నేను స్పోకేన్‌కు దగ్గరలో యున్న ప్రపంచ ప్రదర్శనకు వెళ్లాను, నా కుటుంబమును తీసుకొని వెళ్లాలనుకొన్నాను.

42 కారణమేమనగా నేను అమెరికాలో ఒకేసారి ప్రపంచ ప్రదర్శనకు వెళ్ళాను, అది అప్పుడు చికాగోలో జరిగింది, అది ఎన్నో సంవత్సరముల క్రితము, నేను మరియు హోప్ వెళ్లియున్నాము. అది ఒకే రోజుయై యున్నందున మేము అక్కడ బస చేయలేదు, కారణమేమనగా అక్కడ జేబు దొంగలు, సమస్తమైనవి ఉన్నవి. నా బంధువులలో ఒకరు నా భార్యకు ఒక గౌనుకు గ్రుచ్చే పిన్నును ఇచ్చారు, మరియు నేను తిన్నగా ఆమె ప్రక్కగానే నడుస్తున్నాను, ఎవరో ఆ పిన్నును దొంగిలించారు. అది చాలా భయంకరమైనది...మేము ఒక రోజు ఉండి, తిరిగి వచ్చాము.

43 కాని ఈసారి ప్రపంచ ప్రదర్శనకు, నా కుటుంబమును తీసుకొని వెళ్ళాను. అది ఇక్కడేయున్న లూయిస్‌విల్ ప్రదర్శన కంటే ఎక్కువైనదేమియు కాదు. వారు మాట్లాడుచున్న అంతరిక్షములోని సూదిని మీరు చూశారు, అది ఆ ఎల్స్‌లీ బిల్డింగ్ వద్దకు...లేక ఆ బ్రౌన్ బిల్డింగ్ యొద్దకు, ఒక మెట్లు ఎక్కే ఎలివేటర్ మీద ఎనిమిది లేక పదిసార్లు ఎగిరి, క్రిందికి దిగివచ్చింది. అది అంతమట్టుకేనని నేననుకొంటాను, జనరల్ ఎలక్ట్రిక్ వారు దానిని అక్కడ కలిగియున్నారు. కాని అక్కడ విశేషమైనది ఒకటున్నది. జర్మనీ వారు, వారి ప్రదర్శనను కలిగియున్నారు, రష్యా మరియు ఇతర దేశములన్నియూ దానిని కలిగియున్నవి, కారణమేమనగా అది ఒక ప్రపంచ ప్రదర్శనయై యున్నది. జర్మనీ, ఫ్రాన్స్ వారు, ఆ చిన్న ప్రదర్శనలను కలిగియున్నారు, అది ఇక్కడయున్న వేదిక గది కంటే పెద్దదేమీ కాదు.

44 కాని శాస్త్రవేత్తలు వారి యొక్క ఘన కార్యములను కలిగియున్నారు, మరియు అక్కడయున్న ముఖ్య విషయము ఏమనగా, పొగాకు వాడినట్లైతే ఏమవుతుందో దానిని గూర్చి వారు చూపించుచున్నారు. సిగరెట్లు త్రాగే ఏ మనిషి యైనను అక్కడ లోపలకు నడిచి వెళ్లి, మరలా బయటకు వచ్చి, మళ్ళీ పొగత్రాగినట్లైతే, అతని మనస్సులో ఏదో తప్పుయున్నది. వారు ఒక సిగరెట్‌ను తీసుకొని ఒక మెషిన్‌లో యుంచుటను నా సొంత కళ్ళతో చూశాను, మరలా ఆ పొగాకు పొగను ఒక రసాయనిక ట్యూబ్ గుండా ఊదారు, ఒకే సిగిరెట్టుతో, తెల్లని కాన్సర్, దానితో నింపబడింది. తరువాత అతడన్నాడు, "చాలామంది ప్రజలన్నారు," దానిమీద విశ్వవ్యాప్తమైన ఉన్నతమైన ఘన కార్యము మీది, అన్నాడు, "చాలామంది ప్రజలన్నారు, 'నేను దానిని లోనికి పీల్చుట లేదు.'" అప్పుడు ఆ శాస్త్రవేత్త తనకై తానుగా ఒక దమ్ము పీల్చి, తన నోటిలోనికి తీసుకొని, దానిని ఈసారి ముక్కు గుండా ఊదకుండా, ఊపిరితిత్తులలోనికి తీసుకొని, తిరిగి తన నోటిగుండా ఆ రసాయనములోనికి ఊదాడు, అప్పుడు ఆ పొగలో కాన్సర్ ఏమియు లేదు. అతడన్నాడు, "అది ఎక్కడకు వెళ్లింది? నా నోటిలోనికి వెళ్లింది. నేను దానిని మ్రింగివేసినపుడు, అది నిజముగానే కడుపులోనికి వెళ్లింది." అతడన్నాడు, "ఇప్పడు..."

45 ఆ తలంపు పైకి వచ్చింది, "అలాగైతే ఎందుకు వైద్యులు, సిగరెట్లు హానికరము కాదంటున్నారు?"

46 అతడన్నాడు, "ఏ మనిషియైనా తన జన్మ హక్కులను అమ్ముకొంటాడు! అలాటి ప్రకటన చేయు వైద్యుడు పదవీ విరమణ చేయవచ్చు, 'కారణమేమనగా, ఆ సిగరెట్టు కంపెనీలు అతడు పదవీ విరమణ చేయుటకు అతనికి తగినంత డబ్బు ఇస్తుంది." అతడు నిజముగా తన జన్మ హక్కలను అమ్ముకొంటాడు, 'నిజానికి అలాటి పని చేయకూడదని అతడు ఒట్టుపెట్టుకున్నాడు. కాని ఎలాగైనా వారు దానిని చేస్తారు.

47 అతడన్నాడు, "ఇక్కడ యంత్రమున్నది. శాస్త్రీయ ఘన కార్యము ద్వారా మేము మీకు దానిని రుజువు చేస్తాము." వారు అక్కడ, యుల్ బ్రైనర్ అనే నటునిని వారు కలిగియున్నారు, నీకు తెలుసా. అదే, ఆ చిన్న నికోటిన్ ముద్ద...అతడన్నాడు, "ఇప్పుడు వారు 'ఫిల్టర్ టిప్స్,'" అని అంటారు. "ఆ పనిచేసే మనిషి తన యొక్క మానసిక స్థితిని చూపుతున్నాడు. ఏలయనగా నీకు పొగరానట్లైతే, నీకు దానిలో తారు లేదు, ఎందుకంటే తారు పొగను తయారు చేస్తుంది. నీవు ఫిల్టర్ సిగరెట్ త్రాగుచున్నట్లైతే," అని అతడన్నాడు. అన్నాడు, "ఒకదాని స్థానములో అది మూడు లేదా నాలుగు సిగరెట్లను తీసుకొంటుంది. కారణము అది నిన్ను తృప్తి పర్చుటకు మరి ఎక్కువ తారును తీసుకొంటుంది." నీకు పొగ రానియెడల, దానిలో అక్కడ తారులేదు. పొగను కలిగి యుండుటకు గాను, నీవు తారును కలిగియుండాలి, కాబట్టి అది అంతవరకే. "నీవు పొగ త్రాగబోవుచున్నట్లైతే, దాని మీద ఫిల్టర్ లేని దానిని ఒకటి త్రాగుతావు...ఇప్పుడు ఆ ఒక్క సిగరెట్టు నిన్ను తృప్తి పరచినట్లైతే, ఇప్పుడు దాని స్థానములో ఫిల్టర్ గలది మూడు నీకు కావాలి, 'ఎందుకంటే ఫిల్టర్ యున్నదానిలో తక్కువ తారు వస్తుంది."

48 అది ఒక అమ్మకపు ఎత్తుగడ! అంతమట్టుకే, ఈ దేశమంతా సంపూర్ణముగా అమ్మకపు ఎత్తుగడలతో, మురికితో యున్నది.

49 ఆ చిన్న ముద్దను తీసుకొని అది గొంతులోనికి లేక ఊపిరితిత్తులలోనికి వెళ్లినట్లైతే ఏమవుతుందో అతడు చూపించాడు. మొదట అది తెల్లగా యున్నది, తరువాత అది గులాబి రంగుగా మారింది. తరువాత గులాబి నుండి అది ఊదా రంగుగా మారింది. ఆ చిన్న భాగము, ఆ చిన్న కణము భూతద్దము గుండా అంత పెద్దగా, కాని, నిజానికి, నీవు ఇంకా శక్తివంతమైన భూతద్దముతో చూసినట్లైతే, నీవు ఆ కణమును సహితము చూడగలవు. తరువాత అతడన్నాడు, "అది ఊదారంగుగా మారినపుడు, నీకు కాన్సర్ వచ్చింది." అతడన్నాడు, "రోజుకు ఒక పెట్టె సిగరెట్లు కాల్చు మనిషి ఒక పొగత్రాగని వ్యక్తి కంటే, డెబ్బయి శాతము కాన్సర్ జబ్బుతో చనిపోయే అవకాశమున్నది." మరియు అటువంటి అవకాశాన్ని తీసుకొనుట వెర్రితనముగా అనిపిస్తుంది.

50 ఇప్పుడు, తరువాత అతడు మరొక దానిని తీసుకొని దానిని రుజువు చేశాడు, అతడు ఒక తెల్ల ఎలుకను బయటకు తెచ్చాడు. అతడు ఒక సిగరెట్టును తీసుకొని ఒక పరికరములో పెట్టి, దానిని ఒక తెల్ల చలువరాతి గుండా లాగి, ఒక తుడిచే దూదిని తీసుకొని, ఒక సిగరెట్టులో యున్న ఆ నికొటిన్‌ను బయటకు తీసి దానిని ఆ ఎలుక వీపు మీద రుద్దాడు. ప్రతి ఏడు రోజులకు ఒక ఎలుక బయటకు వచ్చుచున్నది. మరియు ప్రతిరోజు పాఠము కొరకు, వారు ఒక దానిని కలిగియున్నారు, ఆ ఎలుకను లోపల యుంచి, ఏడు రోజుల తరువాత బయటకు తీశారు, ఎలుక వీపు మీద ఎక్కువగా ఆ కాన్సర్ ఉన్నది. వాటిలో కొన్ని కనీసము ఏడు రోజులు జీవించలేకపోయినవి. ఆ ఎలుక కదలలేకపోయింది. ఆ అసహ్యమైన కార్యమును చూస్తూ, నేను రెండు మూడు రోజులు భోజనం చేయలేకపోయాను, అది అక్కడ కాన్సర్‌తో నిలబడి, దరిదాపుగా ఒక అర అంగుళము, వీపు మీద కాన్సర్‌తో, అది ఒక్క సిగరెట్ నుండి తీసిన నికోటిన్‌తో, పెద్దగా ఎత్తుగా ఉబ్బిపోయి దాని కాళ్ళతో ఆ రీతిగా వెళ్లుచున్నది. అది వారిని ఆపిందని నీవనుకొంటావు? అక్కడ ఒక పెద్ద అతను నా ప్రక్కన కూర్చున్నాడు, మరియు అతని ముఖము మీద నుండి చెమట కారిపోవుచున్నది, "ఒక విధముగా ఢీకొనుచున్నది, అది కాదా?"

నేనన్నాను, "నీవు పొగ త్రాగుతావా?"

అతడన్నాడు, "అవునండి, నేను త్రాగుతాను."

51 నేనన్నాను, "మంచిది, అలాగైతే నీవు తప్పక దానిని ఆపుట మంచిది." అది అంతే, వారు సాధించినవి, వారు దేనిని రుజువు చేశారో, అది దానిని చేసింది.

52 ఇప్పుడు, నేను దానిని ముందే చెప్పాను, ప్రపంచము మరియు నాగరికత నిలచియున్నట్లైతే, ఆ వెనుక మద్యపాన నిషేధ కాలములో, ఒక సీసా విస్కీని అమ్మినందకు అక్కడ ఎంతో జరిమానా ఉండేది, ఇప్పుడు నాగరికత నిలచియున్నట్లైతే, అప్పటి నుండి కొన్ని సంవత్సరాలలో, ఒక పెట్టె సిగరెట్లు అమ్మినట్లైతే, ఇప్పుడు దానికి జరిమానా పదిరెట్లు యుంటుంది. అది పదిసార్లు విస్కీ కంటే హీనమై యున్నది. అది ఒక హంతకుడు; మరియు నీవు ప్రజలకు దానిని గూర్చి చెప్పినపుడు, ఎంతమాత్రము ఒక రవ్వంత దానిని పట్టించుకోరు. "అతడు ఒక పరిశుద్ధ రోలరు" అంటారు, దానిని వెళ్లనివ్వండి. నీవు చూడు, అది అంతే, వారు దానిని గమనించరు.

53 కాని, ఇప్పుడు నేను చూపేదేమిటంటే, శాస్త్రీయ పురోగతిలో సాధించినవి. వారు అక్కడ ప్రపంచ ప్రదర్శనలో యున్నారు, సహజమైన విషయములో శాస్త్రీయ పరిశోధనల ద్వారా, వారు దేనిని సాధించారో దానిని చూపుతున్నారు. ఇప్పుడు మనము ఆత్మ సంబంధమైన పరిశోధన ద్వారా, తన వాక్యమును నమ్మిన ప్రజలతో దేవుడు సాధించిన దానిని చూపుచున్నాడు. ఇప్పుడు, శాస్త్రీయ కార్యములను సాధించుటకు, నీవు తప్పక శాస్త్రీయ మార్గములలో పనిచేయాలి. ఆలాగునే ఆత్మ సంబంధమైన వాటిని సాధించుటకు, నీవు ఆత్మ సంబంధమైన మార్గములో పని చేయాలి. ఇప్పుడు ఆ ఎలుక భయంకరముగా కనబడియున్నదని నీవు అనుకొంటావు, దాని ద్వారా అది ఏమి చేసిందో, నీవు తప్పక చూసియుండవలసినది! కనీసము చూపించడానికి, దాని యొక్క చిత్రమును నేను కలిగి యుంటే బాగుండేది. నేను పొందగలిగినట్లైతే, నేను పొందేవాడిని, కాని వాళ్ళు, నిన్ను దానిని తీసుకోనివ్వరు. కాని గమనించండి. నిజానికి, ఆ ఎలుక కొన్ని గంటలు మాత్రమే జీవిస్తుంది, వాటిలో కొన్ని కనీసము ఏడు రోజులు కూడా జీవించవు. కాని దానిని ఆలోచించండి!

54 అది కొరుకు పుండు వలె కనబడినదని నీవు అనుకొంటావు, ఆలాగుననే సువార్తను త్రోసివేసిన ఆత్మ కూడా ఎలా యుంటుందో నీవు తప్పక చూడాలి. అవి ఎంత భయోత్పాతాన్ని కలిగించే విషయమో, నీవు తప్పక చూడాలి. దయ్యము ఎలా ఒక మనిషిని పట్టుకొని, ఒక దేవుని యొక్క కుమారుడిని ఎలా భయోత్పాతము కలిగించేవాడిగా వంకర చేస్తాడో, అతడు దేవుని యొక్క కన్నులలో యున్నట్లుగా. ఓ, అతడు ఆరు అడుగుల ఎత్తు, చక్కని భుజములు కలిగి, ఉంగరాల జుట్టుతో *ఎలా యుంటాడో*, దాని భావము శూన్యము. అది మనిషిలో అంతరంగమే శాశ్వతమైనది. బయటది ఎలాగైనా, మన్నే.

55 కాబట్టి అది ఒక ప్రగతి, మరియు వారు నీకు అంతరిక్షములోని సూదిని, సమస్తమును చూపగలరు, వారు ఏమి సాధించారో చూపిస్తారు, వారు ఏమి చేయగలిగారో, మరియు ఆ అణువులన్నిటిని వారు వివరిస్తారు. ఒక చెవర్లెట్ కారు ఎలా యుంటుందో వారు ముందే చెబుతారు. జనరల్ మోటార్స్ వారు దానిని ప్రదర్శనలో ఉంచారు. మరొకటి-‐-మరొక శతాబ్దములోనికి, ఇరవయ్యో శతాబ్దపు చెవర్లెట్ ఎలా యుంటుందో చూపించారు. అది ఒక గ్యాస్ పైప్ వలె దానిపైన ఒక పడగ వలె కనబడింది. అది అణుశక్తి ద్వారా రాజుకొని, ఒక విధమైన రెక్కతో, మరొక రెక్కను ఎలా పైకి లేపుతుందో, అది ఎలా పనిచేస్తుందో చూపించారు. అది ఒక గొప్ప లాభముగా యుంటుంది.

56 కాని ఈ ఉదయమున మనము దేవుని గ్రంథము యొక్క పుటలలోనికి వెళ్ళి, సంఘము ఎలాగుయుంటుందో, దేవుడు సాధించిన ప్రగతిని మనము చూద్దాము. ఓ, భూమి మీద ఎల్లప్పుడు ఏమి సంభవించుచున్నదో, అది ఎక్కడనుండో వచ్చే దానికి ప్రాతినిధ్యము వహించుచున్నది; కాని అది భూమిని తాకినపుడు, అది సాధారణముగా ఒక వంకర స్థితిలో యుంటుంది, కారణము ఏమనగా, అది పాపపు చీకటి ప్రపంచములో యున్నది. చూడండి? కాని అక్కడ అది మరొక ఆత్మ సంబంధమైన పరిమాణములోని దానికి ఒక నిజమైన ప్రాతినిధ్యమైయున్నది. మూడు పరిమాణములలో నుండి, తరువాత ఆరవ పరిమాణములో దాని యొక్క ప్రాతినిధ్యమును కలిగియున్నది. దానిని బట్టి నాకు ఎంతో సంతోషము.

57 ఇప్పుడు, గతకొన్ని సంవత్సరములుగా మనము సాధించిన ప్రగతిని గూర్చి తీసుకొందాము. ఇప్పుడు, సంభవించిన ఒకదానితో మనము ప్రారంభిద్దాము. నేను మిమ్మును ఎక్కువసేపు యుంచను, ప్రభువు చిత్తమైన యెడల, మీరు దీనిని త్వరగా చూడాలని నేను కోరతాను. ఓ, అది నా యొద్దకు వచ్చినపుడు, నేను ఎగిరిపోయినట్లుగా భావించాను. ఇప్పుడు గమనించండి, కొన్ని సంవత్సరముల క్రితము, రవాణా సాధనము అనేది గుర్రపు బగ్గీపై జరిగేది, గుర్రమునకు జీను కట్టి, గుర్రపు బగ్గీపై, నా ప్రయాణమును చేశాను. నేను ఒక బాలుడుగా యున్నపుడు, పదిహేను లేక పదహారు సంవత్సరముల వయస్సులో, నేను గుఱ్ఱము మీద స్వారీ చేశాను, ఇక్కడనుండే ఆలయము ప్రక్కగా, బురద రోడ్డు మీద, ఈ కట్టడము అంత ఎత్తుగా యున్న తుంగలో, వ్యవసాయ క్షేత్రములోని బట్టర్ బీన్సును డెలివరీ చేయుటకు, నేను ఒక గుఱ్ఱపు బగ్గీ మీద ప్రయాణము చేశాను.

58 ఇప్పుడు నేను వాటిని ఒక సూపుడ్-అప్ కారులో తీసుకొని వెళ్లుచున్నాను. ఎలాటి భేదము! గుఱ్ఱము మరియు బండి దినము నుండి, తరువాత కారు దినము.

59 తరువాత విమానపు దినము వచ్చింది, అది భూమి మీద నుండి గాలిలోనికి వెళ్లింది. ఇప్పుడు, మీరు గమనించియున్నట్లైతే, సైన్సు ద్వారా ఆ ప్రగతి అంత నిశ్చయముగా, ఒక మనిషి ఆత్మసంబంధమైన మనస్సును, గ్రహింపును కలిగియున్నట్లైతే, అది దేవుని యొక్క ఏర్పాటుతో, ఆయన సూచించిన దానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ దినములలో...

60 గుర్తుంచుకోండి, వర్తమానికుడు ఎల్లప్పుడు, వర్తమానము యొక్క అంతములో వస్తాడు. అక్కడ సంఘయుగములో మనము ఎలా దానిని పొందియున్నామో మనకు తెలుసు.

61 ఇప్పుడు, గుఱ్ఱము మరియు ఎడ్ల బండి దినములు ఎవరు? అది లూథరన్ యుగము యొక్క ముగింపుయైయున్నది. చూడండి, గుఱ్ఱము మరియు ఎడ్ల బండి దినములు. వారు నీతీకరణము నందు విశ్వాసముంచారు. దేవుడు సంఘమును రోమనిజమ్ నుండి, కథోలిజమ్ నుండి, ఆయన దానిని ఆత్మ సంబంధమైన పురోగతిలోనికి తీసుకొని వచ్చాడు, అదే, "నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవిస్తాడు." అది గుఱ్ఱము మరియు ఎడ్లబండి కాలము. వారు దాని నుండి ముందుకు వచ్చారు...గుఱ్ఱము మరియు ఎడ్ల బండి కాలము ముగించబడింది.

62 ఇప్పుడు, తరువాత సాధించినది, రవాణా సౌకర్యములో కారుయై యున్నది. మరియు, మీరు గమనించారా, కారు ఎల్లవేళల దాని యొక్క శక్తిని పెంచుతుంది.

63 ఇప్పుడు, వెస్లీ యుగము యొక్క అంతములో, ఆత్మ సంబంధమైన పురోగతి ద్వారా, శుద్ధీకరణలోనికి వచ్చింది, దాని భావము నీతీకరణము యొక్క స్థితి నుండి, శుద్ధీకరణము యొక్క స్థితిలోనికి వచ్చింది.

64 ఇప్పుడు, మనము ముందుకు వెళుతుండగా, దీనిని మీరు గుర్తుంచుకోవాలని, నేను కోరతాను, అదేమనగా, "సంఘము," అని పిలుబడినది, సంఘము కాదు. సంఘమనగా ఆత్మసంబంధమైన సంఘము! వేలకొలది సార్లుగా వేలకొలది మంది లూథరన్‌లు, సంఘములో చేరారు, కాని పందికి గుఱ్ఱమునకు కట్టే జీను అంటే ఎలా తెలియదో, వారికి కూడా శుద్ధీకరణము అంటే

ఎంతమాత్రము తెలియదు. దానిని గూర్చి వారికి ఏమియు తెలియదు. మరియు వెస్లీ యుగములో, వేలకొలది సార్లుగా వేలకొలది మంది, శుద్ధీకరణమును ఒప్పుకొన్నారు, అయినను మంచులో వేసుకొనే బూట్లు గురించి ఒక కుందేలుకు ఎలాగు తెలియదో, వారికి దేవుని యొక్క శుద్ధీకరణము శక్తిని గూర్చి ఎంతమాత్రము తెలియదు. చూడండి, వారికి పరిపూర్ణముగా, అది తెలియదు.

65 కాని అక్కడ ఒక ప్రజ దానిని సాధించారు. హల్లెలూయా! నేను ఎక్కడకు వెళ్లుచున్నానో మీరు చూడండి. అక్కడ, "నీతీకరణము," అనగా దేవుని దృష్టిలో భావమును ఎవరో ఎరిగియున్నారు, "ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానమును కలిగియుండుట." అక్కడ కొంతమంది లూథరన్ వారు నమ్మకముగా యున్నారు. వారు దానిని నమ్మియున్నారు. కాథలిక్ సంఘము ఏమి చెప్పినప్పటికి లెక్క కాదు, వారు దేవుని వాక్యమును నమ్మి, దానిపై నిలబడ్డారు, కారణమేమనగా ఆ యుగము యొక్క వర్తమానికుడు, "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని," బోధించాడు. మరియు నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చి వారు నమ్మారు. మరియు దేవుని యొక్క కృప ద్వారా, వారు నీతీకరణమును సాధించారు, మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా సమాధానమును కలిగియున్నారు.

66 ఇప్పుడు, మరలా మనము గమనిస్తాము, వారి వెనుక శుద్ధీకరణముతో మెథడిస్టు వారు వచ్చారు. అక్కడ అనేకమంది మెథడిస్టు వారు నిజానికి శుద్ధి చేయబడ్డారు. అయితే దానిని గూర్చి అనేకమంది చెప్పుకొన్నారుగాని, దానిని గూర్చి వారికి తెలియదు. మెథడిస్టు సంఘము శుద్ధీకరణమును గూర్చి బోధించింది. వాళ్లు మోకరించి, కేకలు వేసి, "దేవునికి మహిమ, నేను శుద్ధి చేయబడ్డాను!" అని అన్నారు. తిన్నగా వారు ముందుకు వెళ్లి, వారు మునుపు జీవించినట్లు జీవించారు. కాని వారిలో కొందరు స్త్రీ పురుషులు నిజముగా లోక కార్యముల నుండి శుద్ధి చేయబడి, సమర్పించబడి, ఒక వేరు చేయబడిన జీవితమును జీవించారు. ఎందుచేత? అది కారు కాలమై యున్నది. అది ఎక్కువ శక్తిని తీసుకొన్నది. కారు, ఆ పాత టి-మోడల్ కారు బహుశా, పదిహేను లేక ఇరవై హార్స్ పవర్‌ను కలిగియున్నది. చూడండి, పదిహేను లేక ఇరవై గుఱ్ఱముల శక్తి, ఆ రీతిగా ఇంజనులో సీసాలో పెట్టబడినట్లున్నది, శుద్ధీకరణము! సహజమైన స్థితిలో సైన్సు దేనినైనా సాధించియున్నట్లైతే, దేవుడు ఆత్మ సంబంధముగా దేనినో సాధించుచున్నాడు. ఏదో అన్నివేళలా ముందుకు వెళ్లుచున్నది. శుద్ధీకరణము యుగము తరువాత...

67 ఇప్పుడు, ఆ వృద్ధ బీవింగ్‌టన్ మనిషిని తీసుకొందాము. మనిషి, ఎవరు ఆ వృద్ధుడైన సోదరుడు బీవింగ్‌టన్ కంటె ఒక గొప్పవాడైయున్నాడు? జాన్‌వెస్లీ, జార్జి వైట్ ఫీల్డ్, ఫిన్నీ, నాక్స్, అనేకమంది ఆ వృద్ధ మెథడిస్టులు దానికొరకు చెమట కార్చారు. వారు భూమి మీద నరకమును, హింసను చూశారు, కారణము ఏమనగా దేవుని యొక్క వాక్యము శుద్ధీకరణమును బోధించిందని వారు నమ్మియున్నారు, కృపలో రెండవ మెట్టు, వారు దానితో నిలబడియున్నారు, దానిని నమ్మియున్నారు, మరియు దానితో వారు అద్భుతములను చేసియున్నారు. సరిగ్గా హెన్రీ పోర్డువలె, రవాణాలో గుఱ్ఱపు దినము పైకి, పాత టి-మోడల్ కారుతో పైకి వెళ్లారు, మరియు వెస్లీ, లూథరన్ దినము పైకి కదిలియున్నాడు.

68 తరువాత దానివెంబడి పెంతెకొస్తు వచ్చింది. లోకములోని సైన్సు కారును తయారు చేసినట్లుగా, రైట్ సోదరులు, భూమి మీద యున్న కారు కంటే ఎంతో ఉన్నతమైన ఎగిరే యంత్రమును, విమానమును తయారు చేశారు, కారణము ఇప్పుడు అతడు గాలిలోనికి వెళ్లాడు. ఇప్పుడు, రైట్ సోదరులు, వారి ఘనకార్యము ద్వారా, భూమి మీద ఒక గొప్ప ఆత్మ సంబంధమైన కార్యము జరుగబోవుచున్నదని చూపుటకు సైన్సును తీసుకొని దానికి మాదిరిగా చేశారు. రైట్ సోదరులు భూమి మీద నుండి మనిషి పాదములను పైకి లేపే ఘన కార్యమును చేసినపుడు, పెంతెకొస్తు క్రుమ్మరించబడి పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మముతో, ఆత్మ సంబంధమైన వరముతో గాలిలోనికి తీసుకొని వెళ్లింది. అతడు గాలిలోనికి వెళ్లాడు! ఓ, హల్లెలూయ! అతని పాదములను గాలిలోనికి లేపి, గాలిలోనికి వెళ్లి, అట్లు చుట్టూ ఈదగలిగాడు! ఓ, గుఱ్ఱము మరియు బండి నుండి అతడు, ఎంత దూరము వెళ్లాడు! కారు నుండి అతడు ఎంత దూరము వెళ్లాడు! అతడు గాలిలోనికి వెళ్లాడు. అతడు టక టక మని శబ్దము చేస్తూ, ఊదుకొంటూ, కొట్టుకొంటున్నాడు, కాని అతడు ఎగురుచున్నాడు. చూడండి, మానవుడు భూమి మీద ఏమి సాధించాడో, కారణము అవి కనబడెడు వాటినుండి తయారు చేయబడలేదు. వాక్యముతో నిలిచి, ఆకలి దప్పులతో, ఆత్మతో నింపబడిన ప్రజల ద్వారా, దేవుడు దేనినో సాధించగలడు.

69 ఇప్పుడు, వెస్లీ బయటకు వచ్చి, వాక్యము మీద అడుగు వేసి, అతని వెనుక ఒక చెడ్డ పేరును కలిగి, ఒక పిచ్చివాడని పిలవబడి, మరియు సమస్తమును కలిగియుండకపోతే, అతడు ఎన్నడూ దానిని సాధించియుండేవాడుకాదు. కాని వెస్లీ, దేవుని యొక్క గొప్ప శాస్త్రవేత్తలలో ఒకడు. దేవుని యొక్క గొప్ప శాస్త్రవేత్తలలో లూథర్ ఒకడు. సంఘములు ఏమి చెప్పినవో, సంస్థలు ఏమి చెప్పినవో అని వారు లెక్క చేయలేదు. కాథలిక్ సంఘము ఏమి చెప్పిందో లూథర్ లెక్క చెయ్యలేదు, కాని నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవిస్తాడని అతడు నమ్మాడు! హల్లెలూయ! అతడు దేవుని వాక్యము యొక్క రసాయనములను తీసుకొని, ఏకముగా యుంచాడు, మరియు సంఘము విశ్వాసముతో కదిలింది. వెస్లీ దానిని రక్తము ద్వారా ఏకము చేసి, రక్తము ద్వారా దానిని రుజువు చేశాడు, మరియు సంఘము శుద్ధీకరణమును పొందింది. పెంతెకొస్తు వారు పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమును నమ్మారు, ఈ వాగ్దానము మీకు, మీ పిల్లలకు మరియు దూరస్థులందరికి, వారు వాక్యములో నుండి ఆ రసాయనములను ఏకము చేసి, వారు గాలిలోనికి ఎగిరారు. హల్లెలూయ! వారు బయటకు కదిలారు, కారణమేమనగా వారు అలాటివారు, అలాటి దానిని నెరవేర్చగలిగారు.

70 ఇప్పుడు, ఎందుకు ఈ మనుషులు దీనిని చేశారు? ఎందుకు లూథర్ దీనిని కనుగొన్నాడు? వెస్లీ ఎందుకు దీనిని కనుగొన్నాడు? ఈ ఇతరులు ఎందుకు దీనిని కనుగొన్నారు? కారణమేమనగా, ఒక టి-మోడల్ ఫోర్డును తయారు చేయగలిగే పదార్థములు, ఇక్కడ భూమి మీద ఉంచబడ్డాయి. కారు పరుగెత్తుటకు కావలసిన విద్యుచ్ఛక్తి ఇక్కడయున్నది. భూమిలో గ్యాస్ నిక్షేపములున్నవి, యంత్రములన్నీ, పిష్టన్‌లన్నీ, జనరేటర్‌కు కావలసిన కార్బన్, సమస్తము ఇక్కడయున్నవి, అన్నిటిని చేయుటకు సమస్తమును వారు ఇక్కడ కలిగియున్నారు, గమనించండి అది ప్రారంభమైంది...దానిని ఉత్పత్తి చేసింది, దానిని సృజించలేదు. దేవుడే సృష్టికర్త,

ఆయన వాటిని ఇక్కడ యుంచియున్నాడు. కాని శాస్త్రీయ పరిధిలో సహజముగా దానిని నమ్మిన మనిషి, దానిలోనికి పరిశోధన చేసి, ఒక జవాబుకు బదులు, "కాదు," ను వారు తీసుకొనలేదు. వారు దానిని నమ్మారు. అది వారి యొక్క హృదయములో ఒక ప్రత్యక్షతయైయున్నది, మరియు అది నిజమై యున్నదని వారు రుజువు చేయువరకు దానితో నిలబడియున్నారు.

71 ఆ ప్రకారముగానే జాన్‌వెస్లీ శుద్ధీకరణను రుజువుచేశాడు. పదార్థములు అక్కడ ఉంచబడియున్నవి, దేవుని వాక్యము దానిని తెచ్చింది. అతడు దానిని నమ్మాడు. సంఘము మొత్తము, ఆంగ్లికన్ సంఘములో అందరు అతనిని త్రోసివేసినను, అతడు తన ఒప్పుకోలుతో నిలబడి దానిని రుజువు చేశాడు. తరువాత పెంతెకొస్తు వారు వచ్చి దానిని రుజువు చేశారు, కారణము వారు పదార్థములను కలిగియుండిరి, మరియు పరిశుద్ధాత్ముడు నిజమైయున్నాడు. వారు గాలిలోనికి వెళ్లారు.

72 నీవు గమనించావా, ఆ శాస్త్రీయ పురోగతిలలో ఒకటి, మరొక దానిని వెంబడించింది, మరొక దానిని పూర్తిచేసింది. అది కేవలము ఒక ఉన్నతమైన రూపమైయున్నది. చూడండి? గుఱ్ఱము కంటే కారు రవాణాలో ఉన్నతమైన రూపమైయున్నది, మరియు విమానము కారు కంటే రవాణాలో ఉన్నతమైన రూపమైయున్నది, కాని అవి ఒకదానినొకటి వెంబడించినవి. గుఱ్ఱపు శక్తి! ఆమేన్! అది గుఱ్ఱపు శక్తియై యున్నట్లైతే, దేవుని శక్తి సంగతి ఏమిటి? పరిశుద్ధాత్మ యొక్క సంగతి ఏమిటి? పరిశుద్ధాత్మ యొక్క శక్తి నిన్ను నీతిమంతుడిగా తీర్చుతుంది, అదే పరిశుద్ధాత్మ యొక్క శక్తి, నిన్ను శుద్ధి చేస్తుంది. అదే పరిశుద్ధాత్మ యొక్క శక్తి, నిన్ను శుద్ధి చేస్తుంది, నిన్ను ఆయన సన్నిధితో నింపుతుంది. వారు అ ఆ లు ఎరుగని వారి శాస్త్రీయ విజ్ఞానము, దానిని కనుగొంది. ఎందుచేత? వారు ఆత్మ సంబంధమైన శాస్త్రవేత్తలు. ఆమేన్. వారు దానిని చూసి, దానిని నమ్మారు. మనిషి విద్య ద్వారా దానిని చేశాడు, సహజమైన శాస్త్రవేత్త. ఆత్మ సంబంధమైన శాస్త్రవేత్త దానిని ప్రత్యక్షత ద్వారా చేశాడు. ఒకరు విద్య ద్వారా, మరొకరు ప్రత్యక్షత ద్వారా చేశారు. ఓ, మనము సరిగ్గా పైకి తెరచినట్లైతే, అక్కడ అన్ని రకములైన పదార్థములు ఉంచబడియున్నవి. నిజము.

73 దేవుడు ఎలా సాధించాడో, ఇప్పుడు అది ఎలా వెళుతుందో మనము గమనిస్తాము. పెంతెకొస్తు వారు గాలిలోనికి వెళ్లారు. వారు ఎలా...తరువాత అది సంఘమునకు తిరిగి పునరుద్ధరించబడింది, స్వస్థత, భాషలతో మాట్లాడుట, ప్రత్యక్షత, ఆత్మ యొక్క వరములు. లూథర్‌కు దానిని గూర్చి ఏమియు తెలియదు, ఆలాగునే వెస్లీకి తెలియదు. వారు ఎన్నడూ దానిని బోధించలేదు, దానిని గూర్చి వారికి ఏమియు తెలియదు. అది వారి యుగమునకు బయట యున్నది.

74 హెన్రీ పోర్డు ఏలాగున ఆ దినమున, రైట్ సోదరులకు ముందే, విమానమును గూర్చి ఎరిగియున్నాడు? చూడండి, వారు దానిని ఎరిగియుండేవారు కాదు. తరువాత అదే విషయము, ఆ వెనుక మనిషి, ఐదు వందల సంవత్సరముల క్రితము, గుఱ్ఱము లేని బండిని గూర్చి ఏమియు తెలియదు. కాని అది అక్కడ యుంటుందని బైబిలు మాత్రమే చెప్పింది. కాబట్టి, శాస్త్రీయ పరిశోధన ద్వారా వారు దానిని సాధించగలిగారు. అది భూమి మీద సంభవించినపుడు, ఆయన సంఘము ద్వారా, దేవుడు సాధించిన దానికి ప్రాతినిధ్యం చూపాడు, "ఏలయనగా

దృశ్యమైనవి అదృశ్యమైన వాటి ద్వారా నిర్మించబడియున్నవి.” చూడండి, దాని యొక్క ప్రతిబింబము.

75 ఇప్పుడు, పెంతెకొస్తు యుగము, గత యాభై సంవత్సరములుగా, అన్ని రకములైన సమస్తముతో, ప్రపంచమంతా ఒక ఉజ్జీవము పంపింది. వారు స్వస్థతలను కలిగియున్నారు, రోగములు బాగు చేయబడ్డాయి, కుంటివారు నడిచారు, గ్రుడ్డివారికి చూపు పునరుద్ధరించబడింది. ప్రపంచము దానిని నమ్మిందని నీవు అనుకొంటావా? లేదండి. వారు లూథర్ ను నమ్మలేదు. వారు వెస్లీని నమ్మలేదు. వారు పెంతెకొస్తు వారిని నమ్మలేదు. కాని దేవుడు, బైబిలును తీసుకొన్నాడు, అతని పరిశోధనలో, దానిని చేయుటకు ఇష్టపడే మనిషి, బైబిలు తీసుకొని అది నిజమై యున్నదని రుజువుచేశాడు. ఆమేన్. ఇప్పుడు మనము దానిని తప్పక గుర్తుంచుకోవాలి, అవి ఒక మాదిరియై యున్నవని చూస్తూ దానిని తప్పక నమ్మాలి. ఇప్పుడు మనము పెంతెకొస్తు యుగము పైకి జీవించాము. పెంతెకొస్తు యుగము, అది లవొదికయ యుగములోనికి వెళుతుందని నేను ఇక్కడ రుజువు చేశాను.

76 అయితే ఇప్పుడు మరొకటి సంభవించింది. ఇప్పుడు మనము అంతరిక్షములో ప్రయాణించే ఒక వ్యోమగామిని కలిగియున్నాము. జాన్ గ్లెన్ మన మొదటి వ్యోమగామి. అది విమానము కంటే పైగా ఎంతో దూరము వెళుతుందని మనము కనుగొన్నాము, విమానము దాని ఒత్తిడిలో అది వెళ్లగలిగినంత ఎత్తుకే వెళుతుంది. కాని ఈ అణుశక్తి ద్వారా, అది ఇంకా గొప్ప శక్తి, అది విమానము కంటే ఇంకా ఎత్తునకు అతనిని నెడుతుంది, కనీసము విమానపు శక్తి దానిలో లేదు. అది నిజము. అతడు దానిని చేయగలిగాడు. మంచిది, ఇప్పుడు మనము ఒక వ్యోమగామిని కలిగియున్నాము, భౌతిక సంబంధమైన యుగము.

77 మరియు గుర్తుంచుకోండి, ఎల్లప్పుడు కూడా, వర్తమానికుడు ముందున్న వర్తమానము యొక్క చివరిలో వస్తాడు. మనము దానిని అక్కడ నిరూపించాము. ఇప్పుడు మనము వ్యోమగాముల క్రమములో ఉన్నాము. ఆమేన్ మరియు ఆమేన్! దేవుడు కలిగియున్నాడు...

78 అక్కడ ఒక వ్యోమగామి యున్నాడని, అది ఎంత దూరము వెళ్లగలదనగా, నీ సహజమైన నేత్రముతో చూడలేనంత వరకు, అక్కడ ఏ విధమైన ఒత్తిడియున్నా, లేకపోయినా అది వెళ్లగలదని, సైన్సు దానిని రుజువు చేసియున్నది. అతడు చుట్టూ వెళ్లి, ప్రపంచమంతా తిరగగలడు, కారణమేమనగా అది ఒత్తిడితో నింపబడిన టాంక్ యైయున్నది. ఒక వ్యోమగామి! ఓ, అయ్యో, అది ఎలాటి యుగము రాబోవుచున్నది? అవునండి, సహజమైన వాటికి దూరముగా, అది ఆ బయట ఊడ్చుకొంటూ పైకి వెళ్లిపోతుంది.

79 అది దేనికి ప్రాతినిధ్యం వహిస్తుంది? ఒక ఆత్మ సంబంధమైన యుగము, అక్కడ దేవుడు ఆత్మసంబంధమైన వ్యోమగాములను కలిగియుండబోవుచున్నాడు. ఆమేన్! వారు ఇక్కడే తిన్నగాయున్నారు! హల్లెలూయ! గాలిలోకి పక్షిరాజులు, ఏ పక్షికంటెను ఎత్తుగా వెళ్లగలవు, సమస్తమునకు పైగా వెళతాయి, (మహిమ!), వారు దేవుని యొక్క వాక్యమును తీసుకొని, ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒకేరీతిగా యున్నాడని రుజువు చేస్తారు. ఒక ఆత్మ సంబంధమైన వ్యోమగామి! ఓ, అయ్యో! మహిమ! ఈ

యుగములో జీవించుటను బట్టి, అది నాకు మంచి అనుభూతినిస్తుంది! ఇప్పుడు, ఆత్మ సంబంధమైన వ్యోమగామికి ఎలాటి ఒక అద్భుతమైన విషయము! చూడండి? అది ఏమిటి? భౌతిక సంబంధమైన శాస్త్రవేత్తలు ఏమి చేశారు? దానిని సాధించగలిగియున్నారు. మరియు దేవుడు, బైబిలుతో నిలబడే మనిషి ద్వారా, "ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడని," దానిని చెప్పినపుడు, ఎవరు ఏమి చెప్పినప్పటికి, ఆ వాగ్దానమును గూర్చి భయపడనప్పుడు, దానితో నిలిచియుండు. అది ఏమిటి? నీవు ఒక వ్యోమగామిగా మారతావు. నీవు సంఘశాఖా ఆలోచనను దాటి నీవు వెళతావు. అది దేనినైనా దాటి వెళుతుంది. అది సంఘ కార్యములను దాటి వెళుతంది. అదిగో బయట దేవునితో, ఆయనతో మాత్రమే నీవు ఒంటరిగా నిలిచియుంటావు. వ్యోమగాములు!

80 గుర్తుంచుకోండి, ఒక వ్యోమగామిగా యుండుటకు గాను, వారు ఒక టాంక్‌లో ప్రవేశించాలి, వారు తమ్మును తాము నియంత్రణ చేసుకోలేరు. అతనిని అంతరిక్షము దాటి పైకి ఎత్తుటకు, అది ఒక రాడారు శక్తిని, తీసుకొంటుంది, అప్పుడు అతడు ఒక నియంత్రణా శిఖరము ద్వారా, నియంత్రణ చేయబడతాడు. మహిమ! దేవుని యొక్క ఆత్మ సంబంధమైన వ్యోమగాములు ఆలాగునే యున్నారు! వారు ఒక టాంకులోనికి వస్తారు, ఒక స్థలములోనికి, ఒక శరీరములోనికి, మరియు ఆ శరీరము క్రీస్తు యొక్క శరీరమైయున్నది. తరువాత, అది ఇక వారు కాదు, అది కాదు, అది జాన్ గ్లెన్ కాదు, అది అతడుయున్న టాంక్ యైయున్నది. అది ఇక యంత్రమై యున్నది. అతడు కేవలము అక్కడ కూర్చొంటాడు, అతడు ఏమియు చేయడు, "అది బాగున్నది," అని అక్కడకు వెళ్లి చెప్పే నిజమైన శుద్ధమైన ధైర్యమును అతడు కలిగియున్నాడు, కారణమేమనగా సైన్సు దానిని రుజువుచేసింది.

81 క్రీస్తులోనికి వచ్చి, ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒకేరీతిగా యున్నాడని, నమ్మే మనిషి వారి సొంత ఆలోచనను తీసుకొనని వారు, అంతరిక్షములోనికి కదిలి, పరిశుద్ధాత్మ ద్వారా నియంత్రణ చేయబడువారు, దేవునికి కావాలి. ఆమేన్. వ్యోమగాములు! అయ్యో! ఆ పాత గుఱ్ఱము మరియు బండి నుండి అతడు ఎంత దూరముగా యున్నాడో! విమానము నుండి అతడు ఎంత దూరముగా యున్నాడో! నీతీకరణము నుండి, శుద్ధీకరణము నుండి, పరిశుద్ధాత్మ బాప్తిస్మము నుండి అతడు ఎంత దూరముగా యున్నాడో! వారు పక్షిరాజుల యొద్దకు వస్తున్నారు. మొదటగా, వారు బల్లులు, తరువాత వారు కోడి పిల్లలుగా మారారు, తరువాత వారు కాకులుగా మారారు, కాని ఇప్పుడు వారు పక్షిరాజులై యున్నారు. ఏదీ వాటిని వెంబడించలేదు!

82 పక్షిరాజు ఒక ప్రత్యేకమైన పక్షి. అతడు ఏ ఇతర పక్షి కంటెను ఎత్తుగా వెళ్లగలడు. అతడు చూడటానికి సిద్ధపడతాడు, పైకి వెళ్లినపుడు, అతడు తన తలను పైకి లేపుతాడు. కొంతమంది పైకి ఎగిరిన తరువాత, వాళ్లు ఎక్కడయున్నారో వాళ్లకు తెలియదు, 'కారణమేమనగా అతడు ఎంత ఎత్తు ఎగిరాడో, అంతదూరము కంటె ఎక్కువ చూడలేడు. కాని కొందరు వెనుకకు తిరిగి ఏమి జరుగుతుందో అని చూస్తారు. అది పక్షిరాజుయైయున్నాడు. అతడు పైకి చూచువరకు అక్కడ నిలబడగలడు, మరియు ఏమి చేయాలో ఒక వర్తమానము

విసువరకు కనిపెడతాడు. అది దేవుని యొక్క వ్యోమగామి. చూడండి? అది అన్ని ఇతర పురోగతులను వెంబడించింది, ఎందుకు అది ఈ ప్రగతిని వెంబడించదు?

83 యేసు కొరకు వ్యోమగాములు. ఆమేన్. కనీసము అతని సొంత శక్తి ద్వారా పైకి వెళ్లడు. అతడు బయటకు పేల్చబడతాడు. అతడు చేసే ఒకే పని, దానిలోనికి వెళ్లుటయే. నీవు చేయగలిగేది అంతమట్టుకే, దానిలోనికి వెళ్లుటయే, దేవుడే స్థానములో యుంచుటను మరియు కాల్చుటను చేస్తాడు. అది ఇక ఎంతమాత్రము గ్యాస్ యొక్క శక్తి కాదు. లేక ఏదో సంఘ సిద్ధాంతము కాదు. అదిగో ఆ అంతరిక్షములోకి నిన్ను బయటకు నెట్టేది దేవుని యొక్క అణు శక్తియైయున్నది. ఆమేన్. ఓ! ఎందుచేత? అది ఏమిటి, ఈ వ్యోమగాములు ఎవరు? అతనికి ఇంకేమియు అవసరము లేదు, వారు కలిగియున్నది, వారు నీతీకరణము అను మాటను తీసుకొన్నారు. శుద్ధీకరణము అనుమాటను తీసుకొన్నారు, కారణము అతడు పూర్తి బైబిలులోనికి వెళ్లియున్నాడు. ఆమేన్. అతడు దాని మొత్తము లోనికి వెళ్లాడు, కారణమేమనగా, ఆయన ఎన్నడైనా వాగ్దానము చేసిన ప్రతి వాగ్దానమును నెరవేర్చగలడని అతనికి తెలుసు. అతడు సరిగ్గా అక్కడ కూర్చొని కనిపెడతాడు. ఓ, అయ్యో! వాక్యము దానికై అది ప్రత్యక్షపరచబడుటకు కట్టబడియున్నది. నీవు రోగివైనట్లైతే, ఒక వ్యోమగామివైనట్లైతే, గుర్తుంచుకో, క్రీస్తులో ప్రవేశించు, చివరి క్షణములు లెక్కింపు కొరకు కనిపెట్టుము. అంతవరకే. గుండును ఆయన పేల్చుతాడు, నీవు కలత పడవద్దు. ఇప్పుడు, అది సాధించబడిన కారణమేమనగా దేవుడు దానిని వాగ్దానము చేశాడు.

84 ఇప్పుడు, వ్యోమగామి ఎంత గొప్పవాడు, ఇప్పుడు ఈ కార్యములన్నీ, పాత గుఱ్ఱపు శక్తి నుండి, కారు శక్తి నుండి, విమానపు శక్తికి వచ్చియున్నవి! నీవు చూడు, వ్యోమగామి, అతడు ఎంత ఎత్తులో యున్నాడంటే, చివరకు అతడు గుఱ్ఱము మీద మరియు బండిమీద యున్న మనిషి చూడలేని వాటిని చూడగలడు. అతడు ఎంత ఎత్తులో యున్నాడనగా, చివరకు కారులో యున్న మనిషి చూడలేని దానిని చూడగలడు. అతడు తర్కములో నుండి బయటకు వెళ్లియున్నాడు. ఆమేన్. మహిమ! అది అంతే. మనిషి, సంస్థ, సంఘశాఖ సాధించిన ఏ ప్రగతి కంటే, అతడు వాటిని దాటి వెళ్లాడు. "నీవు ఒక మెథడిస్టువైనా, బాప్టిస్టువైనా లేక దీనికో దానికో, ఏకత్వమునకో, ద్విత్వమునకో," దేనికి చెందియున్నా, లేక అది ఏమైయున్నప్పటికి, అతడు ఒక వ్యోమగామి, అతడు తిన్నగా అంతరిక్షములోనికి ప్రయాణము చేస్తాడు. ఆమేన్. నేను ఎంత కృతజ్ఞుడనో!

85 గుర్తుంచుకోండి, వ్యోమగామి ఒక రాడార్ శక్తి ద్వారా నియంత్రణ చేయబడతాడు. జాన్ గ్లెన్ ను లోపలికి తెచ్చుటకు మీరు చూశారు. ఆ పెద్ద గొప్ప రాడార్‌ను నేను కేప్ కెనావరల్ నొద్ద చూశాను, కనీసము మీరు అతనిని ఎక్కడను చూడలేరు, కాని రాడార్ చూపుచున్న మార్గము గుండా, అతడు ఎక్కడ యున్నాడో మీరు చెప్పగలరు. అక్కడే అతడుయున్నాడు. చూడండి? మనము కూడా ఒక రాడార్‌ను కలిగియున్నాము, అదే ప్రార్థన. వ్యోమగామిని నడిపించే రాడార్ శక్తి ప్రార్థన యైయున్నది. "నా నామమున తండ్రిని మీరు ఏది అడిగినను, నేను దానిని చేతును." చూడండి? ప్రార్థన ఏ మార్గములో వెళుతుందో కొంచెము గమనించండి, అతడు ఏ దారిని వ్రేలు చూపుచున్నాడో మీరు చూడగలరు, ఆమేన్. సరిగ్గా సంఘము ఏ విధానములో ప్రార్థన చేయుచున్నదో గమనించండి,

ఆ ప్రకారమే మిస్సైల్ ఎగిరే మార్గమును నీవు చూడగలవు. వ్యోమగాములు ఏ మార్గము గుండా ప్రయాణము చేయుచున్నారో, సంఘము ప్రార్థన చేయు విధానము ద్వారా నీవు దానిని చెప్పగలవు.

86 హ-ఓ! "ప్రభువా, నిజానికి ఈ కార్యములయందు మాకు నమ్మకము లేదు," అని అతడు ప్రార్థన చేస్తాడు. ఇప్పుడు ఆ వ్యోమగామి క్రిందికి దిగివస్తున్నాడు. అంతే. ఓ, సోదరుడా!

87 అయితే అన్నీ సాధ్యమైనప్పుడు, "ప్రభువా, సంఘముపై నీ ఆత్మను క్రుమ్మరించుము, మరియు మాకు అవసరమైన దానిని దయచేయుము. పరిశుద్ధాత్మను మాపై క్రుమ్మరించుము, ప్రతి తర్కము నుండి మమ్మును బయటకు తీసివేయుము, మరియు వాక్యమే నిజమని నమ్మి, దానితోనే మేము తిన్నగా నిలబడుతాము." అలాగైతే ఈ విధముగా తన తలను పైకి లేపుటకు ఆరంభించిన తెరను గమనించండి. వ్యోమగామి పైకి, పైకి, ఇంకా పైకి గాలిలోనికి పైకి వెళ్లుచున్నాడు. హమ్! అద్భుతము! ఏ సంఘశాఖయైనా, ఏ సిద్ధాంతమునైనా దాటి పైకి వెళ్లుచున్నాడు.

88 ఇప్పుడు గుర్తుంచుకోండి, నీతీకరణము ఒక సిద్ధాంతముగా రాశి చేయబడింది, అది నిజము, వారి యొక్క మానవ నిర్మితమైన ఏ ఉపగ్రహము వలెనైనా, నీవు లూథరన్ వారి వలె నీవు నీతీకరణమును నమ్ముతావు. వారు అదేయై యున్నారు, మానవ నిర్మితమైన ఉపగ్రహములు, కాని ఇంకనూ నేలమీద మీద నుండి పైకి లేవలేదు. మీరు శుద్ధీకరణమును మరియు వారి ఉపగ్రహములను తీసుకోండి. "లూథరన్ వారికి ఉపగ్రహములు ఏమిటి?" అని చెప్పండి. సరే, క్రీస్తు సంఘము మరియు అక్కడున్న వారి గుంపు. "వెస్లీ వారికి ఉపగ్రహాలు ఏమిటి? ఆ రీతిగా మెథడిస్టు వారికి?" నజరేనువారు, పిలిగ్రిమ్ హోలీనెస్ వారి మానవ నిర్మితమైన ఉపగ్రహములు. తరువాత పెంతెకొస్తు మరియు వారి ఉపగ్రహములు, విమానము, నిశ్చయముగా, ఏకత్వము, ద్విత్వము, త్రిత్వము, చతుర్థత్వము, అవన్నీ ఇంకా పైకి, ఫోర్ స్క్వేర్, చర్చ్ ఆఫ్ గాడ్, అన్నీ ఇంకనూ శాఖా సిద్ధాంతములోనే యున్నాయి.

89 కాని వ్యోమగామి శబ్ద అవరోధమును బ్రద్ధలు చేస్తాడు. అతడు తిన్నగా ముందుకు వెళ్లిపోతాడు. అతడు ఏమియు వినడు. ఓ, అయ్యో! అతడు వాటన్నిటిని దాటి వెళతాడు. అతడు ఎంతో పైన ఉన్నాడు, అక్కడ అన్నియూ... అతడు దేవుని యొక్క సన్నిధిలో జీవిస్తాడు. అవునండి. ఆయన దానిని వాగ్దానము చేశాడు, ఆయన ప్రధాన యాజకుడై యున్నాడని ఆయన వాక్యము చెబుతుంది. ఆ గొప్ప పెద్ద జాడ తెలిపే రాడార్ బయట కదులుటను నీవు చూస్తావు? అతనిని కూటములో గమనించుము. ఆయన వాగ్దానము చేసినట్లుగా, అగ్ని స్తంభము యొక్క రూపములో క్రిందికి దిగివచ్చుటను నీవు గమనించగలవు. ఒక మనిషి అక్కడ కూర్చొని, ఒక నిజమైన విశ్వాసి, సైన్సుతో అక్కడ తర్కము చేయడు. అతడు ఎవరు? అతడు ఒక జాడ తెలిపే రాడార్ తెరయై యున్నాడు. అతనిని గమనించు. అతడు చుట్టూ వ్రేలు పెట్టి చూపెడతాడు. ఆమేన్. అది అక్కడయున్న వ్యోమగామిని పట్టుకొంటుంది. "నీవు కాన్సర్‌ను కలిగియున్నావు. నీవు పలానా-పలానా దానిని కలిగియున్నావు, నీవు పలానా-పలానా స్థలము నుండి వచ్చియున్నావు. ప్రభువైన యేసు నిన్ను బాగు చేస్తాడు." హల్లెలూయ! అతడు నడిచి వెళ్లిపోయాడు.

వ్యోమగామి! ఓ, తప్పక అది ఎలాటి సంఘముగా యుండాలి! అది అక్కడ యున్నది.

90 ఆ ప్రగతి సైన్సు ద్వారా రుజువు చేయబడింది. అదిగో అక్కడ ప్రపంచ ప్రదర్శనలో, వారు దానిని అక్కడ ప్రదర్శించారు. మనము దానిని పొందాము. ఆమేన్. మనము వ్యోమగామి యుగములో జీవించుచున్నామని ప్రతి చోట రుజువు చేయబడింది. చూడండి, "అది కనబడెడు పదార్థముల చేత తయారు చేయబడలేదు." చూడండి, అది, ఏదో పరలోకము నుండి తయారు చేయబడింది. అది స్వయముగా దేవుడే, నీవు ఆ ఆరవ పరిమాణములో యున్నావు. అది దేవుని యొక్క శక్తియై యున్నది. మనము ఎలాటి స్థలములో యుండియున్నామనగా, చివరకు ఆ పరిమాణములోనికి, సమాధిని, విలపించుటను దాటి, మెత్తని గుడ్డ కప్పి, మూతపెట్టి, శాశ్వతముగా వెళ్లనైయున్నాను అని చెప్పుటకు, దాటి మనము లేపబడియున్నాము. హల్లెలూయ! మనమును వ్యోమగామిలో ప్రవేశించాము, అది దూరముగా వెళ్లిపోయాము, అది ఎక్కడ యున్నదో చూసి మరలా తిరిగి వచ్చాము. మహిమ! అదిగో ఆకాశము దాటి ఆవల, మనిషి యొక్క తర్కమును దాటి మన గృహమునకు వెళ్తున్నాము. అక్కడ ఒక్క క్షణములో ఒక రెప్పపాటులో వృద్ధులు ఎలా రూపాంతరము చెందుతారో. వృద్ధ స్త్రీ, పురుషులు తిరిగి యౌవ్వనస్థులుగా మారుటను మనము చూస్తాము. "నీకు అది ఎలా తెలుసు?" బైబిలు దానిని బోధిస్తుంది. మరియు, దేవుడు ఒక వ్యోమగామిని పంపియున్నాడు, దానంతటిని గూర్చి మనకు తెలుసు, ఆయన తిరిగి వచ్చాడు. అక్కడ మరణములను గూర్చి భయము లేదు. మరణించుట అనగా ఏమీ కాదు. నిశ్చయముగా, అది జీవించుటయైయున్నది. అవునండి. అది సరిగ్గా నీ పాదములను నేలమీద నుండి పైకి లేపుటయే, ఆ ప్రకారము మనము వెళ్లిపోగలము. ఓ, ఎంత అద్భుతము!

91 ఈ విషయములన్నియు ఆయన వాగ్దానము చేశాడు, ఏలయనగా, హెబ్రీ 13:8 లో "ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడని," చెప్పింది. ఈ కార్యములను చేయుటకు ఆయన సమర్థుడు, తన్నుతాను దేవుని యొక్క వాక్యమునకు అప్పగించుకొనే ఒక్క మనిషి ద్వారా దేవుడు దానిని సాధించగలడు, కారణము నేను గత రాత్రి చెప్పినట్లుగా, ఆయన ఎల్లప్పుడు వాక్యముతో నిలబడియున్నాడు.

92 ఇప్పుడు నీకు తెలుసా, వ్యోమగామి నిజముగా ఒక క్రొత్త సంగతి కాదు. ఏలీయా సంగతి ఏమిటి? అతడు ఒక వ్యోమగామియై యుండని యెడల, నేను ఎన్నడూ ఒకరిని చూడలేదు. జాన్ గ్లెన్ ఎన్నడూ వెళ్లుటను గూర్చి ఆలోచించని స్థలమునకు అతడు వెళ్లాడు.

93 మంచిది, నీకు తెలుసా, ఒకసారి ఒకరు మెల్లగా కదులుచూ బయలుదేరుటను వారు కలిగియున్నారు. ఆయన పేరు హనోకు. అతడు పైకి నడిచాడు, కాని అతడు ఒక వ్యోమగామి. నిశ్చయముగా అతడు ఒత్తిడి చేయబడ్డాడు, అతడు ఏమియు మారవలసిన పనిలేదు. లేదు, అతడు నడవటము ప్రారంభించినపుడు, అతడు ఇదివరకే ఒత్తిడి చేయబడ్డాడు. అన్ని పరిమాణముల గుండా, సమస్తమూ నడిచి, దేవుని సన్నిధిలోనికి నడిచివెళ్లెను.

94 ఆ ప్రకారము ఒక వృద్ధుడు అలసిపోయి, ఇక ఎంతమాత్రము చక్కగా నడవలేకపోయాడు. అతడు యెజెబెలు యొక్క పొట్టి జుట్టుతో, రంగులతో,

సమస్తముతో వాదించాడు, చివరకు దేవుడు ఒక రథమును క్రిందికి పంపి, “ఈ మధ్యాహ్నం నీవు మేఘముల గుండా పైకి స్వారీ చేసి రావాలి.” అని అన్నాడు. వ్యోమగామి!

95 ఒకసారి ఒకరు, మన అందరి కొరకు చనిపోవటానికి వచ్చాడు, మరియు ఆయన దేవుడు ఆయనను మూడవ దినమున లేపాడు. ఐదు వందల మంది మనుషులు, ఆయన మేఘములలో తీసుకొనిపోబడుచు, ఒక స్వరముతో, “నేను మరలా తిరిగి వస్తాను,” అని చెప్పుటను విన్నారు. దూతలు తిరిగివచ్చి అన్నారు, “మీ యొద్ద నుండి చేర్చుకొనబడిన ఈ యేసే, నాయకుడైన వ్యోమగామి, ఆయనయున్న అదే రకమైన అమర్త్యమైన శరీరములో అదే గదిలో, ఆ రీతిగానే తిరిగివచ్చును.” హల్లెలూయ! “మరియు మనము ఆయన మహిమ గల శరీరము వంటి శరీరము వలె, మనము ఒక శరీరమును కలిగియుంటాము, ఏలయనగా ఆయన యున్నట్లుగానే మనమను ఆయనను చూస్తాము.” ఓ, హల్లెలూయ! ఆయన శబ్ద అవరోధములన్నిటిని, తర్కపు అవరోధములన్నిటిని బ్రద్దలు చేసి, తర్కమును దాటి, మిగిలిన వాటన్నిటిని దాటి వెళ్లియున్నాడు.

96 ఎన్నడైనా దేవుని కొరకు నివసించే ఏ మనిషియైనా, ఆ పంచేంద్రియములను దాటివెళ్లాలి, ఏ విద్యనైనా దాటివెళ్లాలి, మానవుడు సాధించే ఏ ప్రగతినైనా దాటి, దేవునిని నమ్మి, మరియు సమస్తమును ఒక ప్రక్కన పెట్టి, ఆకాశములోనికి తుడుచుకొంటూ వెళ్లాలి. ఆమేన్. ఓ, సహజముగా వ్యోమగాములు దేనిని సాధించియున్నారో, ఆత్మసంబంధముగా, ఆయనను నమ్మే ప్రజల ద్వారా, ఆయన సంఘము ద్వారా దేవుడు చేయగలడు. ఏ పురుషుడైనా లేక ఏ స్త్రీయైనా, ఏ సమయములోనైనా, వాక్యము నొద్ద దేవునిని ఏది అడిగినా, అది ఒక వ్యోమగామియై యున్నది.

97 “ఓ, అది సమంజసమైనది కాదు. మొర్రపెట్టుచున్న, కేకలు వేయుచున్న ఆ ప్రజలు, దీనిని వినండి? ఓ, అది కనీసము సమంజసమైనది కాదు.” అని వారంటారు. అది అర్థం కాదు.

98 ఎవరో నాతో అన్నారు, “బ్రెన్‌హాం సోదరుడా, ఆ స్థలమును చూసినపుడు, నీవు ఒక కలను కలిగియున్నావు” అని అన్నాడు. నేను ఎన్నడూ ఏ కలను కలిగియుండలేదు. నేను పైన అక్కడ నిలబడియుండి, క్రిందికి చూస్తున్నాను, నేను మంచము మీద పండుకొనియున్నాను. నేను మంచము మీద యుండి కలకనుచున్నాను, కాని నేను పైనుండి క్రిందయున్న నావైపు చూస్తున్నాను. చూడండి? ఓ, ఆ ఉదయమున ఆయన నాకు ఒక చిన్న వ్యోమగామి స్వారీని ఇచ్చాడు, ఎటు వెళ్లాలో చూపించాడు. ఖచ్చితముగా నీవు ఎక్కడయున్నావో, నీ రాడార్ దానిని చూపుతుంది. ఇప్పుడు అది నేను కాదు, అది ఆయన యైయున్నాడు. ఆ వర్తమానమును నమ్ముచున్నది, అది నీలో యున్న ఆత్మయే, నేను ఎక్కడ యున్నానో అక్కడ నిలబడియున్నది పరిశుద్ధాత్ముడే, నీవు ఆ రీతిగా నమ్ముతావు, అది తాకుతుంది; నీ జవాబు, తిన్నగా తిరిగి ఇక్కడే యున్నది. వ్యోమగామి! ఆమేన్. ఓ, ఎంత అద్భుతము! అవునండి.

99 గొప్ప, శాస్త్రీయ పరిజ్ఞానము ఒక గొప్ప కార్యమును చేసింది. నీకు తెలుసా, వారు దానిని ఎంత గొప్పగా చేశారంటే, చివరకు వారు వారిని గూర్చి వారే భయపడుతున్నారు. అది నిజము. వారు ఎంతో గొప్పతనమును పొంది,

చివరకు వారిని గూర్చి వారే భయపడుతున్నారు. నీకు తెలుసా, "అర్ధరాత్రికి ఇంకా మూడు నిముషములున్నది," అని రెండు సంవత్సరముల క్రితము వారు ఇక్కడ చెప్పారు. వారు భయపడుతున్నారు. వారు ఏమి చేస్తున్నారు? ఇప్పుడు, మనిషి తన సహజమైన వ్యోమగామిని సాధించుటకు సమర్థుడయ్యాడు. ఇప్పుడు అతడు ఏమనుకొనుచున్నాడంటే, రష్యా ఎన్నడైనా ఈ దేశమును లేక ఏ ఇతర దేశమునైనా పేల్చివేసినట్లైతే, అతడు చంద్రుడు మీదికి ప్రయాణము చేయబోవుచున్నాడు.

100 మొన్నటి దినమున నేను ఒక నిజమైన ఆకర్షణీయమైన విషయమును చూశాను. అక్కడ ఇద్దరు ఇండియన్‌లు, చిన్న కుండల వంటి పొట్టలు కలిగి, ఒకరితో ఒకరు మాట్లాడుకొనుచున్నారు, నీకు తెలుసా, వారి తల మీద ఈకలు తేలియుండగా, ఒకరిని ఒకరు నిమురుకొంటూ, ఒకరి చేతులను ఒకరు కుదుపుకొంటున్నారు. "సోదరుడా, తెల్ల మనిషి, చంద్రుడు మీదికి వెళ్లుచున్నందున, తిరిగి మనము మన దేశమును పొందుతాము," అని అనుకొనుచున్నారు. "తెల్లవాడు చంద్రుని మీదికి వెళ్లుచున్నాడు, కాబట్టి మనము తిరిగి మన సొంత దేశమును కలిగియుంటాము." అది మంచిదే.

101 ఓ, ఇప్పుడు ఈ వ్యోమగామి క్యానులను తయారుచేయాలని వారు కోరుచున్నారు. అట్లువారు దానిలోనికి వెళ్లగలరు. మరియు అణుయుగము వచ్చినపుడు, వారు ప్రపంచమును పేల్చివేయబోవుచున్నారు, వారు దీనిని లాగి అందరు చంద్రుని మీదకు వెళ్లి, చంద్రుని మీదకు ఒక యాత్ర చేసి, అంతా ఆ పైన కలిగి, ఆ ప్రకారము చంద్రుని మీద మరొక ఏర్పాటును చేయాలనుకొనుచున్నారు. కాని వారు అక్కడకు వెళ్లలేరు. వారు ఎన్నడైనా అక్కడకు వెళతారని, నా హృదయమంతటిలో నేను నమ్మను. చూడండి?

102 కాని, అదే సమయములో, ఒక నిజమైన విశ్వాసి క్రీస్తులోనికి అతని వ్యోమగామిలోనికి ప్రవేశించియున్నాడు. ఆమేన్. "ఒకే ఆత్మ ద్వారా మనము ఒకే వ్యోమగామి లోనికి బాప్తిస్మము పొందాము." ఓ, ఒకే శరీరము! అది ఏ రకమైన ఒత్తిడినైనా తట్టుకొంటుంది. వారు దానిని ఒక అగ్ని గుండములో ప్రయత్నించారు, అది అగ్నికి తట్టుకొనియున్నది, కాబట్టి అది కాలిపోలేదు; వేడిని ఏడంతలుగా తీవ్ర తరము చేశారు. సమస్తముతోవారు దానిని పరీక్షించారు, అది చక్కగా బయటకు వచ్చింది. కాబట్టి, ఆత్మ సంబంధమైన శాస్త్రవేత్తలు అది దేనినైనా తట్టుకోగలదని రుజువు చేశారు. కాబట్టి నిజమైన ఆత్మ సంబంధమైన విశ్వాసి, తన్నుతాను ఏకము చేసుకొని అన్నిటిని నమ్ముతూ, వ్యోమగామిలోనికి (క్రీస్తులోనికి) ప్రవేశించాడు; పెంతెకొస్తు సిద్ధాంతములను, బాప్టిస్టు సిద్ధాంతములను, మెథడిస్టు సిద్ధాంతములను ఒక ప్రక్కన పెట్టాడు. అతడు సరిగ్గా వ్యోమగామిలో ప్రవేశించి, "ప్రభువా, అది ఎప్పుడు సిద్ధమవుతుంది?" అని అంటున్నాడు. ఓ, అయ్యో! అతడు ఏమి చేస్తున్నాడు? అతడు చిన్న కూటములకు వచ్చి, దేవుని వాక్యము యొక్క చివరి క్షణముల లెక్కింపును వింటున్నాడు.

103 మీకు తెలుసా, జాన్ గ్లెన్ ఆ ఉదయమున అక్కడ కూర్చొన్నప్పుడు, వారు చివరి క్షణముల లెక్కింపును వింటున్నారు. "పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు, ఒకటి, సున్నా." చూడండి? అతడు ఏ స్థానమునకు వెళ్లియున్నాడనగా, అక్కడ అది చెప్పబడింది, "అది ఎగిరిపోవటానికి అక్కడ

ఇంకా మూడు నిముషములు సమయమున్నది." అది ఏమిటో వారికి తెలియదు. సున్నా "ఘడియను మనము కలిగియుండుటకు ఇంకా మూడు నిముషముల సమయమున్నది."

104 ఇప్పుడు గమనించండి, క్రీస్తులోయున్న నిజమైన విశ్వాసి. క్రీస్తులోయున్న వారికి ఏ శిక్షా విధియు లేదు. వాక్యమును బోధించుము, తిన్నగా వాక్యముతో నిలచియుండుము. సంఘశాఖలు ఏమి చెప్పుతాయో నేను లెక్కచెయ్యను కాని వారు దానిని నమ్మబోవుచున్నారు. వారు తిన్నగా అక్కడ నిలబడతారు, కారణమేమనగా అది వాక్యమైయున్నది. సంఘశాఖలు ఒక పెద్ద రచ్చచేసి, వారిని తన్నివేసి వారిని బహిష్కరిస్తారు, వారిని బయటకు గెంటివేసి, "వారు వెర్రి వారు," అని అంతా ఆలాగును చేస్తారు. కాని వారు తిన్నగా వాక్యముతో నిలబడతారు. దేవుడు దానిని వాగ్దానము చేసినంత వరకు, వారు అక్కడ నిలబడియుంటారు, కారణము ఏమనగా వారు వ్యోమగాములు. వారు వాక్యమును నమ్ముతారు. అక్కడ వారిని వదిలించుకొనే మార్గమే లేదు. ఎలాగైనా, వారు నిన్ను విడువబోవుచున్నారు, కాబట్టి కొద్ది సమయము వారిని ఒంటరిగా యుండనివ్వండి.

105 కాని వారు అక్కడయున్నారు, క్రీస్తు యేసులో పరలోకపు స్థలములలో కూర్చొని, చివరి క్షణముల లెక్కింపును వింటున్నారు, సంఘ కాలములు మొదలగునవి. మహిమ! అది నీకు మంచి అనుభూతిని కలిగిస్తుంది, కాదా? చివరి క్షణములు లెక్కింపును వినుట! చివరి క్షణముల లెక్కింపు అనగా ఏమిటి? "ఈ విషయములన్నియు వాగ్దానము చేయబడ్డాయి, ఇక్కడ అవి సంభవించియున్నవి. ఈ విషయములన్నియూ వాగ్దానము చేయబడ్డాయి, ఇక్కడ అవి సంభవించియున్నవి. ఈ దినమునకు ఆయన వాగ్దానము చేసిన ఘన కార్యము, అది ఇక్కడే తిన్నగా మన మధ్యయున్నది." వారు ఏమి చేస్తున్నారు? చివరి క్షణముల యొక్క లెక్కింపును వింటున్నారు. అది ఎంత దూరము వచ్చియున్నది? లూథర్ యొద్ద నుండి మార్గమంతటి గుండా వచ్చింది. చివరి క్షణముల లెక్కింపు! "నీతీకరణము, శుద్ధీకరణము...పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు...పైకి వెళ్లిపోవుట!" వారు ఏమి చేస్తున్నారు? ఎగిరిపోవుట కొరకు, సున్నా ఘడియ కొరకు ఎదురుచూస్తున్నారు. ఆమేన్.

[బ్రదర్ బ్రెన్‌హాం గారు, ఎనిమిది గంటల తరువాత, రికార్డ్ చేసిన ఈ అదనపు ముగింపు భాగాన్ని ఇక్కడ పేరా 106-111 వరకు చేర్చడమైనది. సాయంకాలము, *ఆయన సన్నిధిలో,* అనే వర్తమానములో ఆయన దీనిని వివరించియున్నారు, పేరా 4 నుండి 5 వరకు.—సంపా.]

106 ఈ గొప్ప కక్ష్యలో ప్రవేశించుట కొరకు సంఘము సిద్ధపడుచున్నది, మరియు చివరి క్షణముల లెక్కింపు యొక్క గొప్ప సమయము. చివరి క్షణముల లెక్కింపు అనగా నేను ఏమి యోచిస్తానో, నేను మీకు వివరించగోరుదును. ఇప్పుడు, సంఘములో దానిగుండా మనము వెళ్లియున్నామని నేను అనుకొంటాను. ఇప్పుడు మీరు దానిని గమనిస్తే, సహజమైన వ్యోమగామి భూమిని విడిచి పెట్టుటకు సిద్ధమగుచున్నప్పుడు, అక్కడ లెక్కింపు పది నుండి సున్నాకు వెనుకకు వచ్చుచున్నది. ఇప్పుడు, నేను ఈ వర్తమానమును విడిచి, దానిని ఆత్మ

సంబంధమైన అన్వయముతో మీకు ఇచ్చినట్లైతే, అది ఈ ఉదయమున ఎంతో సమయము పడుతుంది. అయితే నేను మీకు దానిని వివరించగోరుదును, అదేమనగా పది, "లోక సంబంధమైన," మనిషి సంఖ్య. కాని ఏడు "దేవుని యొక్క పరిపూర్ణ సంఖ్య." ఆరు దినములలో ఆయన భూమ్యాకాశములను సృజించియున్నాడు, మరియు ఏడవ దినమున ఆయన విశ్రమించాడు. ఆరు వేల సంవత్సరములు, ప్రపంచము పాపముతో శ్రమించాలని, లేక సంఘము పాపమునకు వ్యతిరేకముగా శ్రమించాలి, మరియు ఏడు అనేది వెయ్యేండ్ల పాలన, సబ్బాతు.

107 ఏడు దేవుని యొక్క పరిపూర్ణమైన సంఖ్య. ఇప్పుడు ఆయన సరియైన చివరి క్షణముల లెక్కింపును మనకు ఇచ్చియున్నాడు. మరియు ఆయన చివరి క్షణముల లెక్కింపు పది కాదు, కాని ఏడు. ఏడు సంఘ కాలముల గుండా మనము దాని గుండా వెళ్లియున్నాము. ప్రకటనలో మనము కనుగొనేదేమంటే, మొదటి చివరి క్షణములు లెక్కింపు మొదటి యుగమైయున్నది. రెండవ చివరి క్షణములు లెక్కింపు రెండవ యుగమైయున్నది. ఇంకా పైకి ఏడవ చివరి క్షణములు లెక్కింపు వరకు, మరియు ఆ చిత్రము గీయబడియుండగా, మనముందు ప్రత్యక్షముగా అది ఇక్కడయున్నది. అదే ఈ చివరి క్షణముల లెక్కింపును మనము కలిగియున్నాము. మొదటగా లెక్కించబడిన సంఖ్య ఎఫెసు. రెండవది స్ముర్న, స్ముర్నయైయున్నది. తరువాత పెర్గము. తుయతైర. ఐదవది సార్దీస్. ఆరవది ఫిలదెల్ఫియా. మరియు ఏడవది లవొదికయ, చివరి సంఘకాలము. తరువాత అది సున్నా సమయము, ఏలయనగా వాటి నిర్ణీత కాలమును సేవించిన తరువాత, సంఘము వెళ్లిపోవలసియున్నది. ఇప్పుడు తుయతైర సంఘకాలము వచ్చి, వెళ్లిపోయినదని మనకు తెలుసు, ఎఫెసు సంఘకాలము వచ్చింది మరియు వెళ్లిపోయింది, ఫిలదెల్ఫియా సంఘకాలము వచ్చింది మరియు వెళ్లిపోయింది. మరియు మనము ఏడవ సంఘకాలము యొక్క అంతములోయున్నాము, లవొదికయ సంఘకాలము. అదే చివరి క్షణముల లెక్కింపుయైయున్నది.

108 మీరు గమనించినట్లైతే, మన గత సంఘకాలముల పాఠములలో, ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములను పట్టుకొనియున్నాడు, అది "ఏడు సంఘకాలముల యొక్క ఏడుగురు సేవకులు." దేవుడు తన చివరి క్షణముల లెక్కింపును తీసుకొనగా, ప్రతి ఒక్కరూ పరిపూర్ణముగా గుర్తించబడ్డారు. ఆయన వెళ్లిపోయిన సమయము నుండి, ఆయన తిరిగి వచ్చు సమయము వరకు, ఆయన తన నామము కొరకు ఒక ప్రజను ప్రోగుచేయుచున్నాడు, పెంతెకొస్తు దినము ప్రారంభము నుండి. మొదట ఎఫెసు సంఘము, ఆ సంఘ నక్షత్రము మరియు వర్తమానికుడు పరిశుద్ధ పౌలు. అతడు వచ్చాడు, మరియు నంబరు ఒకటి లెక్కించబడింది. రెండవ సంఘకాలము, స్ముర్న, దాని వర్తమానికుడు ఐరేనియస్, అంతములో సంఘకాలమును నడిపిన దేవుని గొప్ప పరిశుద్ధుడు. మూడవ సంఘకాలము, పెర్గము, వర్తమానికుడు పరిశుద్ధ కొలంబా, ఒక గొప్ప దేవుని పరిశుద్ధుడు. చీకటి యుగముల గుండా, హింసా కాలములో, నాల్గవ యుగము, నాల్గవ లెక్కింపు, వర్తమానికుడు, టూర్స్ వాడైన పరిశుద్ధ మార్టిన్, ఫ్రాన్స్ నుండి వచ్చిన గొప్ప పరిశుద్ధుడు. ఐదవ సంఘకాలము, మరియు దాని వర్తమానికుడు,

చివరి క్షణములు లెక్కింపు మీద మార్టిన్ లూథర్. ఆరవ యుగము, చివరి క్షణముల లెక్కింపు మీద జాన్ వెస్లీ.

109 ఇప్పుడు మనము ఏడవ యుగములోయున్నాము, లవొదికయ సంఘకాలము. మరియు చివరి క్షణముల లెక్కింపు మీద, ఏలీయా రెండవసారి ప్రత్యక్షమగుట కొరకు, ఆ గొప్ప వర్తమానికుని కొరకు మనము ఎదురు చూస్తున్నాము. అది ప్రత్యక్షమైన వెంటనే, అప్పుడు సున్నా సమయము మరియు సంఘము దాని గృహమునకు వెళ్లిపోతుంది, అంతరిక్షములోనికి, ఆకాశములోనికి, చంద్రుడు నక్షత్రములను, సమస్తమును దాటి యేసును కలుసుకొంటుంది.

110 ఇది ఎక్కడ నుండి వచ్చింది, వారు ఎక్కడికి వెళతారు? ఈ వ్యోమగామిలోనికి. మొదటి స్థానములో ఈ ప్రజలు ఎలా ఈ వ్యోమగామిలోనికి ప్రవేశిస్తారు? ప్రతి స్థలములో, ప్రతిసారి, ఆ విధానములోనే వారు లోనికి వెళతారు. అది నిజము. మొదట చేసిన అదే విధానము ద్వారా లోనికి రావలసియున్నది, కారణము ఏమనగా ఈ గొప్ప కక్ష్య యొక్క, ఒక గొప్ప శరీరము యొక్క ప్రజలైయున్నారు. అది నోవహు కాలములోయున్నది, అక్కడ ఒకే ఒక ద్వారమున్నది, మరియు ఆ ద్వారమే ఒకే ఒక ప్రవేశ ద్వారమైయున్నది. లోనికి ప్రవేశించిన సమస్తము, వారు నీతీకరణము క్రింద వారు మొదటి అంతస్థులోనికి, రెండవ అంతస్థులోనికి, మూడవ అంతస్థులోనికి వెళ్లినప్పటికి లెక్కకాదు. వారందరూ ఒకే ద్వారము గుండా లోనికి వచ్చారు.

111 ఈ వ్యోమగామి దినమున కూడా అది అదే కార్యమైయున్నది. మనమును ఒకే మార్గము గుండా, ఒకే దారి గుండా, ఒకే వర్తమానము ద్వారా, ఒకే క్రీస్తు ద్వారా, పెంతెకొస్తు దినమున వారు పొందిన ఒకే శక్తి ద్వారా లోనికి రావలసియున్నది. ఒకే మార్గము! అది అన్ని వేళలా ఒక్కటేయైయున్నది, కారణమేమనగా అది ఒకే ద్వారమైయున్నది. ఈ శరీరములోనికి మనము ఎలా ప్రవేశిస్తాము? ద్వారము ద్వారా. మరియు యేసే ఈ శరీరమునకు ద్వారమైయున్నాడు. కాబట్టి మనము లోనికి వచ్చి, ద్వారము ద్వారా, యేసుక్రీస్తు ద్వారా తిరిగి జన్మిస్తాము. ఇప్పుడు లవొదికయ నొద్ద, చివరి ఆఖరి క్షణముల లెక్కింపు నొద్ద, ద్వారము మూసివేయబడుటకు సిద్ధముగాయున్నది, మరియు సంఘము, శ్రమలకాలమంతటికి పైగా, సమస్తమునకు పైగా దాని కక్ష్యలోనికి వెళుతుంది, మరియు ఆకాశ మహాకాశములకు పైగా, దాని దారిగుండా చాలా పైకి ఎగిరి, సంఘమును దేవుని యొక్క రొమ్మునకు మోసుకొనిపోతుంది. ఆమేన్.[టేపు మీద ఖాళీ ఉంది.—సంపా.] ఆమేన్.

112 ఆ ఉదయమున జాన్ గ్లెన్ ఎగిరిపోయినపుడు, అందరు వారి ముఖములు వాల్చి ఏడ్చుచూ, ప్రార్థించుచూ అతడు ఏమి సాధించబోవుచున్నాడు అని ఆశ్చర్యపడుచుండిరి. మొదటి సంగతి, కేప్ కెనవరాల్ వద్ద, ఆ అగ్ని అణువులను విస్తరింపచేయుచుండగా, ఆ గొప్ప మిసైల్ (అగ్ని బాణము), పైకి లేపబడింది, గాలిలోనికి పైకి వెళ్లుచున్నది, ప్రజలు కేకలు వేస్తూ, ఏడుస్తూ, పైకి వెళ్లుచున్న వారి వ్యోమగామికి ఏమి సంభవించబోవుచున్నదని ఆశ్చర్యపడుచుండిరి.

113 ఓ, అయితే సంఘము, మహిమ, ఆమె కూడా కొంత అగ్నిని వ్యాపింపచేయుచున్నది. ఆమేన్. చివరి క్షణముల లెక్కింపు వచ్చుచున్నది! ఆమేన్!

"నీతీకరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, లవొదికయ సంఘకాలము," మనము అంతములోవున్నాము! యేసుక్రీస్తు, నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగాయున్నాడు! విషయము ఏమిటి? "పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు, ఒకటి, సున్నా!" వారు ఇక్కడ ఏడ్చుటలేదు, కాని సంఘము దాని యొక్క వ్యోమగామి, క్రీస్తుతోయుండుటకు, ఆకాశములలోనికి కదులుచుండగా, అక్కడ పాటలు పాడుచు, కేకలు వేయుచు, వారు దేవునిని స్తుతిస్తున్నారు. ఆమేన్.

114 సహజమైన ఘన కార్యములో, వారు చంద్రమండలము లోనికి ఎగిరారు. ఆలాగునే ఆత్మీయ ఘన కార్యములో, మనము పరలోకము వైపు ఎగిరిపోవుచున్నాము. ఆమేన్! సహజమైన వ్యోమగామి చంద్రుని మీద అతనికి ఒక స్థలమును కనుగొనుటకు ప్రయత్నించుచున్నాడు. మనమైతే ఇది వరకు, పరలోకములో ఒక స్థలమును కలిగియున్నాము. "నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు, నేను వెళ్లి మీకు స్థలమును సిద్ధపరచి, తిరిగి మిమ్మును ఇక్కడకు తీసుకొని వచ్చుటకు, ఒక వ్యోమగామిని మీ కొరకు పంపుతాను." చివరి క్షణముల లెక్కింపు జరుగుచున్నది! నీవు దానిని నమ్ముతావా? ఆమేన్! చివరి క్షణముల లెక్కింపు! "పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు, ఒకటి, సున్నా!" అగ్ని వ్యాపించుట ఆరంభమవుతుంది, పరిచర్యకు మహిమలో కిరీటము పెట్టబడుతుంది. హల్లెలూయా! మరియు ఆ పాత వ్యోమగామి పైకి ఎగిరిపోవుట ఆరంభమవుతుంది, చంద్రుని వైపు గురి చూపుట లేదు, కాని మహిమ వైపు గురి చూపుతుంది. అదిగో ఆమె అక్కడయున్నది, దేవుని యొక్క అగ్ని చుట్టూ వ్యాపించుచున్నది. పరిశుద్ధాత్మ యొక్క శక్తి, మనిషి ఎన్నడైనా సాధించిన దేనికంటెను పైగా దాటి, చంద్రుడు, నక్షత్రములకు పైగా దాటి వెళుతుంది. సంఘము, ఈ ఉదయములలో ఒక ఉదయమున, పరలోకమందున్న దేవుని రొమ్ము మీదకి, ఆమె ఎగిరిపోతుంది. స్నేహితులారా. వారి సహజమైన కార్యముల ద్వారా మనిషి, వారు సాధించగలిగిన వాటిని సాధించియున్నారు, కాని దేవుడు, దానిని ఆత్మ సంబంధముగా దానిని మాదిరి చేశాడు. (నేను దానిని ఇక్కడ రుజువు చేశాను.)

115 త్వరగా మనము వ్యోమగామిలోనికి వెళదాము! కొద్ది సేపటిలో తలుపులు మూయబడతాయి. చివరి క్షణముల లెక్కింపు ముందుకు కొనసాగుచున్నది! సైన్సు వారి చివరి క్షణముల లెక్కింపు, మూడు నిముషములే ఉందని చెపుతుంది. మనది దానికంటె ముందుగావున్నది, అది "ఒకటి," అయ్యింది, "సున్నాకు!" సిద్ధముగాయున్నది. మనము లోనికి వద్దాము. చివరి క్షణముల లెక్కింపు ప్రారంభమైనదని నీవు నమ్ముతున్నావా? అలాగైతే ఒక్క క్షణము మన తలలను వంచుదాము.

116 తండ్రీ! "పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు..." దేవా! "దేశములు బ్రద్దలగుచున్నవి, ఇశ్రాయేలు మేల్కొనుచున్నది, ప్రవక్తలు ముందుగా చెప్పిన సూచనలు; అన్యుల దినములు లెక్కించబడినవి, సంకటములు బాధించుచున్నవి, ఓ, విడువబడినదానా, నీ యజమాని యొద్దకు తిరుగుము." ఎలాటి దినము! సాయంకాలపు వెలుగులు ప్రకాశించుచున్నవి. ఓ, దేవా, ప్రతి అవిశ్వాసి తన విద్యాపరమైన తలంపులన్నిటిని, నీ వాక్యమునకు

విరుద్ధమైన ఆలోచనలన్నిటిని ఒక ప్రక్కన పెట్టి, ఈ ఉదయమున ఈ మహిమకరమైన వ్యోమగామిలోనికి వారు ప్రవేశించాలని మేము ప్రార్థన చేస్తున్నాము, ఏలయనగా మేము ఆ వ్యోమగామిలో ఒక భాగముగా మారుటకు దానిలోనికి జన్మించియున్నాము!

117 పరలోకపు తండ్రీ, ఈ గొప్ప క్రీస్తు శరీరములోనికి, పరిశుద్ధాత్మలో విశ్వాసులకు నీవు బాప్తిస్మమును ఇస్తావని, నేను ప్రార్థిస్తున్నాను. ఈ ఉదయమున ఈ కొలను, ప్రజలతో నిండిపోవును గాక, వారి పాపములను ఒప్పుకొనుచు, యేసుక్రీస్తు నామములో సమాధిచేయబడి, ఆ పాత వ్యోమగామిని ఎక్కుదురు గాక, ప్రభువా, అది చంద్రుడు, నక్షత్రములను దాటి, సిద్ధాంతములను సంఘశాఖలను దాటి వెళ్లిపోవుదురు గాక. మేము చివరి క్షణముల లెక్కింపును కలిగియున్నాము. అక్కడ ఏమియుంటుందో, ఆ మూడు దశలను గూర్చి నీవు మాకు చెప్పావు. సంఘ యుగములను గూర్చి అవి ఎలా వెళతాయో నీవు చెప్పావు, మొదటి సంఘకాలము, రెండవ సంఘకాలము, మూడవ సంఘకాలము, నాలుగు, ఐదు, ఆరు. ఈ లెక్కింపు ఏడు. మరియు ఏడు తరువాత, ఈ కాలము; మనము ఇదివరకే ఇందులో ఉన్నాము, చివరి సంఘ కాలము. మరియు ఇప్పుడు, చివరి క్షణముల లెక్కింపు ప్రారంభమైంది. యుగములు లెక్కించబడి ముగించబడినవి, లూథర్ యుగము, వెస్లీ యుగము, పెంతెకొస్తు యుగము. ఇప్పుడు, దేవా, వ్యోమగామిలోనికి ప్రోగుచేయబడుట జరుగుచున్నది, దాని ముందు ఒక పెద్ద భూతద్దములో, మనము మహిమను చూడగలము, యేసును చూడగలము, ఆయన యొక్క శక్తి అంతటితో ఆయనను చూడగలము, ఆయన యొక్క వాగ్దానమున్నిటిలో చూడగలము. ఆయన వాగ్దానము చేసిన సమస్తము మన మీద ప్రతిబింబించుచున్నది. దీనిని బట్టి నీకు కృతజ్ఞతలు.

118 దేవా, ఈ దినమునయున్న సంఘము త్వరగా సురక్షితమైన స్థలములోనికి వెళ్లదురు గాక, ఏలయనగా సున్నా ఘడియ వస్తుంది, మరియు ఆ గొప్ప వ్యోమగామి, వ్యోమగామి విమానము మూసివేయబడుతుంది. నోవహు తన వ్యోమగామిలో ప్రవేశించునట్లుగా మనమును వెళతాము, అదియున్నట్లుగా, తీర్పు జలములన్నిటికి పైగా అతడు తేలియాడాడు. తండ్రీ, మేము నీలోనికి ప్రవేశించగోరుచున్నాము, ఆ ప్రకారము మేము కాలము అను ప్రవాహముల గుండా తేలియాడుచూ, అంగారక, శుక్ర, బృహస్పతి గ్రహాలు దాటి, మిల్కీ-వైట్ వే మీదుగా పైకి, పైకి, ఇంకా పైకి వెళతాము, సహజమైన వ్యోమగామికి దానిని గూర్చి అక్కడ ఏమియు తెలియదు. కాని మేము దానిని చూస్తాము, ఆ ప్రకారము మేము వెళ్లుటకు సిద్ధపడునట్లు, ఒక సూచన కొరకు, నీవు అతనిని చేయనిచ్చావు. మేము భూమి మీద నుండి కదులుచున్నాము. ప్రభువా, దానిని దయచేయుము. యేసుక్రీస్తు నామములో నేను దానిని అడుగుతాను.

119 ప్రభువా, ఇక్కడ చేతి రుమాళ్ళు ఉంచబడినవి, ఆ రోగులు వాటిని పంపియున్నారు. వారు నమ్ముచున్నారు, ప్రభువా. ఈ ఉదయమున వారు పూర్తి అవయవములు గల వ్యోమగాములుగా మారుదురు గాక. దీని మీద ఆయన బైబిలును ప్రతిబింబింపచేయుచున్న, సర్వశక్తిగల దేవుని శక్తి, అదేమనగా వారు పౌలు శరీరము నుండి తీయబడిన చేతి రుమాళ్ళను, నడికట్టు గుడ్డలను రోగుల మీద, పీడించబడుచున్నవారి మీద ఉంచినపుడు వారు స్వస్థపడ్డారు. ఆ

వ్యోమగామి విశ్వాసి నమ్మును గాక, అది అతనిని తాకినపుడు, ప్రభువా, వారు వ్యాధిని వెనక విడిచిపెట్టి, వారు పైకి ఎగిరిపోవుదురు గాక! ఇక్కడయున్న ప్రతి రోగి ఇప్పుడే తిన్నగా ఆయన వాగ్దానములోనికి, ఆయన వాక్యములోనికి క్రీస్తు యేసులోనికి ప్రవేశించుదురు గాక, ప్రభువా, "నా నామమున తండ్రిని మీరు ఏది అడిగినను, నేను దానిని చేస్తాను," అని చెప్పుదురు గాక. వారు లెక్కించుటను ప్రారంభించుదురు గాక, "పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు...సున్నా, వెళ్లిపోవుదురు గాక!" వారు పడకల మీద నుండి, మంచముల మీద నుండి, వాళ్ళు ఎలా యున్నప్పటికి, వారు పైకి లేచుదురు గాక. రోగము యొక్క సంకెళ్ళతో పడిపోయిన స్థితినుండి పైకి లేచుదురు గాక, ఎవ్వరూ దానిని గూర్చి ఏమియు ఎరుగని, వైద్యులు' ఎరుగని, సైన్సు ఎరుగని, అదిగో ఆ అంతరిక్షములోనికి వెళ్లుదురు గాక. అక్కడ బైబిలు యొక్క శాస్త్రీయ పరిశోధన ద్వారా, ఆత్మ సంబంధమైన పరిశోధన ద్వారా, బైబిలు ద్వారా, ఆయన ఎల్లప్పుడు దేవుడైయున్నాడని, ఇంకనూ ఆయన దేవుడుగానే మిగిలియుంటాడని, ఎల్లప్పుడు దేవుడుగాయుంటాడని, చూపుటకు దేవుడు వాగ్దానము చేసియున్నాడు, ఆయన సర్వ శక్తిమంతుడు, సర్వాంతర్యామి, సర్వ శక్తిమంతుడు, సర్వ జ్ఞాని, ఆయన తన మాటను నిలబెట్టుకొంటాడు; ఆయన అన్ని కార్యములు చేయగలడు, మరియు నమ్ము వానికి సమస్తము సాధ్యమేనని ఆయన వాగ్దానము చేశాడు. దేవా, దానిని దయచేయుము.

120 ఆ దారి తప్పిన పురుషుడు లేక స్త్రీ, బాలుడు లేక బాలిక, ఈ ఉదయమున, దేవుని వాక్యము యొక్క చివరి క్షణములు లెక్కింపులో లేని యెడల, మనము తిన్నగా క్రిందయున్నామని, చివరిది లెక్కించబడుట ముగించబడినదని తెలుసుకొందురు గాక. ఏ సమయములోనైనా, ఆమె "సున్నా" అని కేకవేయుటకు, సంఘము వెళ్లుటకు సిద్ధమైయున్నది. వర్తమానము ముగించబడుట మనము చూస్తాము. మనము గతరాత్రి మాట్లాడియున్నట్లుగా, హింస లేచుటను మనము చూస్తాము. కాలము సమీపమైయున్నదని మనకు తెలుసు. చివరి క్షణముల లెక్కింపు సమాప్తమైనది. సంఘకాలములను క్రిందికి తెచ్చుటకు వేదిక నొద్ద నీవు మాకు సహాయము చేశావు, సమస్తమును తీసుకొని నీవు రుజువు చేశావు, ఇప్పుడే తిన్నగా ఏ సమయములోనైనా, అది సంభవించవచ్చును. సర్వశక్తిగల దేవా, భూమ్యాకాశములను సృజించినవాడా, నీ కనికరములను ప్రజలకు పంపుము, మరియు నీవు వారి కొరకు దాచియుంచిన వాటిని వారికిమ్ము, ఏలయనగా యేసు నామములో మేము అడుగుచున్నాము.

121 ప్రతి పురుషుడు మరియు స్త్రీ వారి తలలను వంచియుండగా. ఈ ఉదయమున ఇక్కడ ఎవరైనా క్రీస్తును తమ సొంత రక్షకునిగా ఎరుగని వారు యున్నట్లైతే, మరియు ఆయనను తెలుసుకొనగోరినట్లైతే, దేవుని కృప యొక్క వ్యోమగామి స్థితిలోనికి ప్రవేశింపగోరియున్నట్లైతే, ఎత్తబడుటలోనికి వెళ్లగోరుచున్నట్లైతే, నీ చేతిని ఎత్తి ఈలాగు చెప్పు, "నేను సిద్ధముగాయున్నాను, నేను ఎత్తబడగోరుటకు సిద్ధముగాయున్నాను, బ్రెన్‌హాం సోదరుడా. నా కొరకు ప్రార్థించు." ప్రభువు నిన్ను దీవించును, ప్రభువు నిన్ను దీవించును, నిన్ను. ప్రభువు నిన్ను దీవించును, మరియు నిన్ను. బయట, లోపల, నీవు ఎక్కడయున్నప్పటికి, కేవలము నీ చేతిని ఎత్తుము. దీని ద్వారా చెప్పు, "దేవా, నన్ను లోనికి తీసుకో."

దేవుడు నిన్ను దీవించును. “చివరి క్షణములు లెక్కింపును నేను వినగోరుచున్నాను. నేను దానిని వినగోరతాను. అగ్ని పైకి వెళ్లినపుడు, ఇక్కడ గుట్టము మీద బండి మీద నేను కూర్చొనుట నాకు ఇష్టము లేదు, నేను సురక్షితముగా యున్నానని నేను తెలుసుకొనగోరుదును. కారు మీద స్వారీ చేయుచున్న సంఘములో నేను ఉండబోవుట లేదు. కొంచెము భూమి మీద నుండి అతని పాదములను పైకి లేపి, బాగా శబ్దము చేస్తూ ఎగిరే వారి మధ్య నేను ఉండబోవుట లేదు. చంద్రునికి మరియు నక్షత్రములను దాటి అవతలకు తీసుకొని వెళ్లే దానిలో నేను ఉండగోరుచున్నాను. నేను చివరి క్షణముల లెక్కింపును వినగోరుచున్నాను; ఏదో సిద్ధాంతము కాదు, ఏదో సంస్థ కాదు. కాని నేను క్రీస్తులో ఉండగోరుచున్నాను, అక్కడ మనుషులు తర్కించే దేనినైనా నేను దాటి వెళ్లగోరుచున్నాను. నేను వెళ్లగోరుచున్నాను.”

122 మనము ప్రార్థించకముందు మరొకరు అక్కడయున్నారా? యవ్వనస్థురాలా, దేవుడు నిన్ను దీవించును. యవ్వనస్థుడా, దేవుడు నిన్ను దీవించును. ఆ వెనుకయున్న నీవు, దేవుడు నిన్ను దీవించును. నీ హస్తాన్ని నేను చూస్తాను, దేవుడు నిశ్చయముగా దానిని చూస్తాడు. నీవు, నా సోదరుడా, నీవు సోదరుడా. “నేను చివరి క్షణముల లెక్కింపులో యుండగోరుదును. దేవా, ప్రతి భారమును నన్ను ప్రక్కన పెట్టనిమ్ము.” సోదరుడా, దేవుడు నిన్ను దీవించును. “ప్రతి పాపమును నేను ప్రక్కన పెట్టగోరుచున్నాను. బ్రెన్హాం సోదరుడా, నాకు కోపమున్నది. ఓ, ఆ రీతిగా నేను లోనికి వెళ్లలేను. నా నుండి దానిని తీసివేయుమని దేవునికి ప్రార్థించండి. నేను——నేను బ్రెన్హాం సోదరుడా, నేను కొంచెము త్రాగుతాను. అది చేయుట నాకు ఇష్టము లేదు. నేను దానిని ఒక ప్రక్కన పెట్టాలని ప్రార్థించండి. నేను పొగత్రాగుతాను. అది చేయటం నాకిష్టము లేదు. అది చేయటం నాకు ఇష్టము లేదని దేవునికి తెలుసు. అది ఎంతగా నన్ను బంధించియున్నదనగా, నేను సరిగ్గా అదే చేస్తున్నాను, వాటి నుండి నేను దూరముగా వెళ్లలేకపోవుచున్నాను. అది తప్పు అని నాకు తెలుసు, నేను దానిని తప్పక చేయకూడదు. నేను దానిని చేయను! మరొక సంగతి నేను వాక్యమును అనుమానించుచున్నాను. అది నిజముగా సత్యమేనా అని నేను ఆశ్చర్యపోవుచున్నాను. దేవా, నాకు సహాయము చేయుము. అది అంతయూ సత్యమైయున్నదని నన్ను గుర్తుంచుకొననిమ్ము, మరియు నేను దానిని నమ్ముతాను. నేను చివరి క్షణముల లెక్కింపును వినగోరుచున్నాను. ప్రతిసారి దేవుని వాక్యము ఏమి చెప్పినను, ‘ఆమేన్’ తో నేను దానిని గురుతు పెడతాను, ‘ప్రభువా, అది నీవైయున్నావు’” అని అంటాను. ఇప్పుడు అందరు... ప్రభువు నిన్ను దీవించును. ప్రభువు నిన్ను దీవించును, మీలో ప్రతి ఒక్కరు.

123 ఈ ఉదయమున ఇక్కడ ఎవరైనా కొందరు రోగులుగా యుండి, “బ్రెన్హాం సోదరుడా, ఈ ఉదయమున నేను ఒక క్రైస్తవుడనైయున్నాను...పరిశుద్ధాత్మను కలిగియున్నాను, అని చెపుతారా. ఇపుడు నేను ఆ విమానమును దిగియున్నాను, నేను చివరి క్షణముల లెక్కింపు కొరకు నేను సిద్ధమగుచున్నాను. చివరి క్షణముల లెక్కింపును గూర్చి వింటూ, అన్ని రకములైన సంఘశాఖల నుండి సమస్తము నుండి నేను బయటకు వస్తాను. కాని ఈ ఉదయమున నేను ఈ ఒక్క విషయమును చెపుతాను, బ్రెన్హాం సోదరుడా, నేను రోగిగాయున్నాను. ఇంకను నేను ప్రభువు కొరకు కొంత పనిని చేయవలసియున్నది. నేను చివరి క్షణముల

లెక్కింపును వినుచున్నాను, నేను స్వస్థపడగోరుచున్నాను. చివరి క్షణముల లెక్కింపును వింటూ, ఈ ఉదయమున నేను దాని మీద కాలు మోపుచున్నాను." చివరి క్షణముల లెక్కింపు ఏమిటి? దేవుని యొక్క వాక్యము. అది తిన్నగా క్రిందికి లెక్కించబడియున్నది. ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగాయున్నాడు. "ఆయన నన్ను స్వస్థపర్చే వాడుగా ఈ ఉదయమున నేను వినగోరుచున్నాను. నేను నా చేతిని పైకెత్తి, 'బ్రెన్‌హాం సోదరుడా, నా కొరకు ప్రార్థించు'" అని చెప్పాలనుకుంటున్నాను. ప్రభువు నిన్ను దీవించును. ఇప్పుడు తిన్నగా అడుగు వేసి లోనికి రండి. వేదిక నిండిపోయింది, ఈ చుట్టూ నేల మీద గుమికూడియున్నారు. ఒక ప్రార్థనా వరుసను మనము ఏర్పర్చలేము. వారు గోడల చుట్టూ సమస్తమూ నిలబడియున్నారు. మనము ఒక సమ్మేళనమును కలిగియున్నాము. మనము దానిని చేయవలసిన పనిలేదు. నీవు లోపలయున్నావు. నీవు లోపలయున్నావు... నీవు ఒక వ్యోమగామివైయున్నావు.

124 నీవు ఒక వ్యోమగామివి. నీవు లూథర్‌ను దాటి వెళ్లుచున్నావు. వాటన్నిటియందు లూథర్‌కు నమ్మకము లేదు. వెస్లీ, వారు చేతులను మీద యుంచుతారు. పెంతెకొస్తు వారు నూనెతో అభిషేకిస్తారు. నీవు ఒక వ్యోమగామివి, ఏ తర్కమునైనా దాటి వెళ్లుచున్నావు. దానికి సరిగ్గా కారణము వాక్యము ఆ రీతిగా చెప్పింది, నేను ముందుకు వెళ్లుచున్నాను. మంచిది, నీవంటావు, "లూథర్ నమ్మలేదా? అది వాక్యమైయుండలేదా?" అవును, కాని వెస్లీ అతనికి పైగా వెళ్లాడు. "మంచిది, వెస్లీ నూనెతో లేక దేనితోనో అభిషేకించాడు. నీవు దానిని నమ్మవా?" అవును, అది నిజము. "పెంతెకొస్తులు దయ్యములను వెళ్లగొట్టారు." అవును. "చేతులను ఉంచారు, చేతులలో స్వస్థతను కలిగియున్నారు, మరియు సమస్తమూ." అవును, అది సరియేనని నాకు తెలుసు, కాని ముందుకు వెళ్లుము. ముందుకు వెళ్లుము! వెస్లీ వెనుకకు తిరిగి లూథర్‌ను చూడలేదు, పెంతెకొస్తు వెనుకకు తిరిగి వెస్లీ వైపు చూడలేదు. ఆలాగునే మనమును పెంతెకొస్తు వైపునకు చూడము. మనము వ్యోమగాములము. మనము దానిని దాటియున్నాము. మనము ముందుకు వెళదాము. క్రీస్తు ఆ రీతిగా చెప్పాడు!

125 నీవు ఎలా దానిని చేస్తావు? "వచ్చి నా కుమార్తె మీద చేతులుంచుము, ఆమె స్వస్థపడుతుంది," అని యూదుడన్నాడు. యేసు వెళ్లి అతని కొరకు దానిని చేశాడు, అది నిజము. కాని అది రోమీయుడైన వ్యోమగామికి వచ్చినపుడు, అతడన్నాడు, "నీవు నా ఇంటిలోనికి వచ్చుటకు నేను యోగ్యుడను కాదు. ప్రభువా, కేవలము మాట శెలవిమ్ము." ఆయన ఇది వరకే దానిని చెప్పియున్నాడు. అది అంతే.

126 ఇప్పుడు మన హృదయములను దేవుని వైపు ఎత్తుదాము. మన చేతులను దేవుని వైపు ఎత్తుదాము, మన హృదయములను దేవునికి ఎత్తుదాము. ఏలయనగా నీకు ఏది అవసరమైయున్నప్పటికి, రక్షణ, శుద్ధీకరణ, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, దైవిక స్వస్థత, అది ఏమైయున్నను, దేవుని యొక్క సన్నిధిలో మీ చేతులను, మీ హృదయములను పట్టుకొనియుండండి, మరియు క్రీస్తు యేసులో పరలోకపు స్థలములో కూర్చొండియున్నావని గ్రహించుము, మరియు నీవు ఆ విశ్వాసమునకు వ్యోమగామివైయున్నావు. ఏమిటి? ఇక్కడ లెక్కింపు వస్తుంది! "పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు,

రెండు...” ఓ, యేసు ఇప్పుడు రండి! ఆయన నామము యొక్క శక్తిని మేము ఉంచుచున్నాము. గతరాత్రి మేము చూసియున్నట్లుగా, పౌలు ఒక వ్యక్తిని గ్రుడ్డివాడిగా మొత్తాడు, మరొక వ్యక్తిని అతని మీదుగా పరుగెత్తనిచ్చాడు. దానిని మనము చూస్తాము, ఆయనకు కావలసిన దానిని యేసు చేశాడు, అన్ని రకములైన అద్భుతములు, అయినను ఆయన మార్గము యొక్క అంతములో ఆయన కొట్టబడి, ఉమ్మివేయబడి, సమస్తమూ చేయబడ్డాడు. ప్రజలు దానిని గ్రహించలేదు. అది సత్యమైయున్నదని, దేవుడు దానిని రుజువు చేయుటకు చేస్తాడు, వారు దానిని గ్రహిస్తారు, తరువాత ప్రజల విశ్వాసమును ఆయన పరీక్షిస్తాడు.

127 ప్రభువా, సంపూర్ణముగా గ్రుడ్డివారైయున్నవారు, వారి దృష్టిని పొందుటను మేము ఇక్కడ నిలబడి చూశాము, రోగములు; కాన్సర్ నీడలో యున్న ప్రజలు స్వస్థపడ్డారు. చనిపోయిన వారు గంటల తరువాత గంటలు ఆలాగునే ఉంచబడి, తిరిగి జీవమునకు వచ్చుటను మేము చూసియున్నాము. మాకు తెలుసు మా గొప్ప క్రీస్తుకు ఆయన శరీరములో మేము వ్యోమగాములమైయున్నాము. ఇప్పుడు చివరి క్షణముల లెక్కింపు మొదలైనది, మరియు ఈ ఉదయమున మా రక్షణ కొరకు, మా స్వస్థత కొరకు, మరియు మాకు అవసరమైన సమస్తము కొరకు మేము నమ్మబోవుచున్నాము. ఏలయనగా మేము యేసుక్రీస్తు నామములో అడుగుచున్నాము, ఆయన వాగ్దానము చేశాడు, “నా నామములో తండ్రిని ఏది అడిగినను, నేను దానిని చేస్తాను.” ఇప్పుడు మాకు అవసరమైనదంతా అదియే, ఆయన నామమును పిలుచుటయే, మరియు అది తప్పక జరుగవలసియున్నది. మేము చివరి క్షణముల లెక్కింపును వినుచున్నాము.

128 ప్రభువా, వారిలో కొందరు పాపులైయున్నారు, వారి చేతులను ఎత్తియున్నారు. వారు చివరి క్షణముల లెక్కింపు కొరకు ఎదురు చూస్తున్నారు, అక్కడ వారి హృదయములోనికి ఒక మార్పు వచ్చి, అది ఆ పాత ఆ క్రూరమైన క్రుళ్ళును బయటకు తీసివేస్తుంది. ఇక్కడ అనేకమంది సిగరెట్లు త్రాగు వారున్నారు, వారు వాటిని విడిచిపెట్టుటకు సిద్ధముగాయున్నారు. అనేకులు తప్పక వారు చేయరాని వాటిని చేసి, ఇప్పుడు వాటిని విడిచిపెట్టుటకు సిద్ధముగాయున్నారు, కారణమేమనగా ఈ ఉదయమున సంఘమును ఆటంకపర్చుచున్న సమస్తమును రోగము నుండి పాపము వరకు, వాటన్నిటిని తీసివేసి, ఈ సంఘమును స్వతంత్రులుగా చేయుమని, యేసుక్రీస్తు నామములో సర్వ శక్తుడైన దేవుని మేము అడుగుచున్నాము. యేసుక్రీస్తు నామములో, దేవుని యొక్క శక్తి, మరియు సువార్త యొక్క గొప్ప శక్తి, పరిశుద్ధాత్మ యొక్క అగ్ని విస్తరించుట ప్రారంభమై, మరియు దేవుని యొక్క గొప్ప వ్యోమగాముల హృదయ వాంఛను ఈ రోజు పైకి తీసికొనిపొమ్ము. సర్వ శక్తిగల దేవా, దయచేయుము. వారు నీవారైయున్నారు. మరియు వారు వారి రక్షణను, వారి స్వస్థతలను, వారికవసరమైన దేదైనను వారు పొందుదురు గాక. ఈ ఉదయమున యేసుక్రీస్తు యొక్క రక్తము, బలిపీఠము పై తాజాగాయుండగా, నా ప్రార్థనలతో నేను వారిని నీకు అప్పగించుచున్నాను. యేసుక్రీస్తు నామములో వారు అడిగినది పొందుదురు గాక.

ప్రజలు చెప్పారు, “ఆమేన్.” [సమాజము “ఆమేన్” అని చెప్పింది—సంపా.]

129 కాబట్టి, దానిని నమ్మండి! అలాగు జరుగును గాక! నేను దానిని నమ్ముతాను. నేను నమ్ముతాను. ఆమేన్. ఆయన దేవుడైయున్నాడని నాకు తెలుసు. మనము దేవుని యొక్క గొప్ప ఘన కార్యమునకు సిద్ధముగాయున్నామని నేను నమ్ముతాను. ఆయన ఘన కార్యములు ఏమిటి? భూమిని విడచి వెళ్లుట. వ్యోమగామి చంద్రుని మీదికి వెళతాడు, మరొక భూమి. మరియు దేవుని యొక్క సంఘము (విమానము నుండి, గుఱ్ఱము నుండి, వాటన్నిటినుండి) మరొక ప్రపంచమునకు పరలోకమునకు, ఒక వ్యోమగామిగా వెళ్లుచున్నది. చివరి క్షణముల లెక్కింపు ఆరంభమైనది. ఆమేన్.

మీరు ఆయనను ప్రేమిస్తారా? [సమాజము "ఆమేన్" అని చెప్పింది—సంపా.] అలాగైతే మన చేతులు లేపి, పాడదాము.

> నేను ఆయనను ప్రేమిస్తాను, నేను ఆయనను ప్రేమిస్తాను
> ఏలయనగా మొదట ఆయన...

మంచిది, నెవిల్ సోదరుడా.

దేవునికి స్తోత్రము! ఈ రాత్రి నేను మిమ్మును చూచు వరకు దేవుడు మిమ్మును దీవించును గాక.

***ఆఖరి క్షణములు*** TEL62-0909M

(Countdown)

ఈ వర్తమానమును 1962వ సంవత్సరము సెప్టెంబర్ 9వ తారీఖు, ఆదివారము ఉదయమున, అమెరికా దేశములోని ఇండియానా రాష్ట్రములోని జఫర్సన్విల్ లోని బ్రెన్హాం టెబర్నికల్ నందు సహోదరుడు విలియం మారియన్ బ్రెన్హాం గారు ప్రసంగించియుండిరి. మేగ్నిటిక్ టేప్ రికార్డింగ్ నుండి నోట చెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటల పైకి సక్రమముగా బదిలీ చేయుటకై ప్రతియొక్క ప్రయత్నము చేయబడినది. ఈ వర్తమానమును ఉన్నది ఉన్నట్లుగా ముద్రించబడి Voice of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2020 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org